ప్రజాశక్తి

శనివారం 27 ఏప్రిల్ 2024   8 పేజీలు

గుంటూరు

పల్నాడు

నామినేషన్ల పరిశీలన పూర్తి

- విడదల రజని నామినేషన్‌పై టిడిపి అభ్యంతరం
- తోసిపుచ్చిన రిటర్నింగ్ అధికారులు
- గుంటూరు జిల్లాలో 53, పల్నాడు జిల్లాలో 70 తిరస్కరణ
- నేటి నుంచి ఉపసంహరణ ప్రారంభం

అభ్యర్థుల సమక్షంలో నామినేషన్లను పరిశీలిస్తున్న గుంటూరు జిల్లా ఎన్నికల అధికారి వేణుగోపాలరెడ్డి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాల పరిశీలన శుక్రవారం ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో జరిగింది. సాయంత్రం కల్లా పరిశీలన పూర్తయింది. శనివారం నుంచి సోమవారం వరకు ఉపసంహరణకు సమయం ఇచ్చారు. ఈనెల 29వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోగా నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువుగా ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. పరిశీలనలో గుంటూరు జిల్లాలో 53 నామినేషన్లను తిరస్కరించారు. మొత్తం 228 మంది అభ్యర్థుల నామినేషన్లు పరిశీలన చేయగా 175 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్టు అధికారులు నిర్ధారించారు. పల్నాడు జిల్లాలో 206 మందినామినేషన్లు దాఖలు చేయగా 70 తిరస్కరించారు. 136 సక్రమంగా ఉన్నట్టు అధికారులు ప్రకటించారు.

గుంటూరు కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్‌లో పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి స్వీకరించిన నామినేషన్ల పరిశీలన అభ్యర్థుల సమక్షంలో నిర్వహించారు. లోక్‌సభకు 47 మంది అభ్యర్థులు 67 సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా పరిశీలనలో సక్రమంగా ఉన్న జాతీయ, రాష్ట్ర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ముగ్గురు అభ్యరులు, రిజిస్టర్ కాబడి గుర్తింపు లేని రాజకీయ పార్టీల 17 మంది అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు 14 మంది మొత్తం 34 మంది అభ్యర్థుల నామినేషన్లు రిటర్నింగ్ అధికారి ఆమోదించారు. సక్రమంగా లేని 13 మంది నామినేషన్లను తిరస్కరించారు. పరిశీలనలను తాడికొండ, ప్రత్తిపాడు, గుంటూరు పశ్చిమ, గుంటూరు తూర్పు అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలకులు ఎస్‌పి కార్తీకా పర్యవేక్షించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి విడదల రజనీ నామినేషన్‌పై టిడిపి నాయకులు అభ్యంతరం తెలిపారు. రజని భర్త కుమారస్వామికి అమెరికాలో పౌరసత్వం ఉందని ఆయన ఇటీవల చిలకలూరిపేట ప్రాంతంలో భూమి కొనుగోలు చేశారని, అందువల్ల ఈ నామినేషన్ చెల్లదని టిడిపి తరుపున న్యాయవాదులు అభ్యంతరం తెలుపుతూ పిటీషన్ వేయగా రిటర్నింగ్ అధికారి తోసిపుచ్చారు. నరసరావుపేట లోక్‌సభ నియోజకవర్గం నామినేషన్‌లను పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ పరిశీలించారు. మొత్తం 27 మంది నామినేషన్లు దాఖలు చేయగా 8 తిరస్కరించారు. 19 సక్రమంగా ఉన్నట్టు గుర్తించారు. తెనాలిలో కాంగ్రెస్ తరుపున నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. ఒకేపార్టీ నుంచి ఇద్దరికి బి.ఫారం దాఖలు చేయడంతో తిరస్కరించారు.

దాఖలైన నామినేషన్లు, తిరస్కరించిన వివరాలు (నియోజకవర్గాల వారీగా)

నియోజకవర్గం	దాఖలు	తిరస్కరణ	ఆమోదం
గుంటూరు లోకసభ 47	13	34	
తాడికొండ	16	6	10
మంగళగిరి	44	2	42
పొన్నూరు	18	4	14
తెనాలి	20	6	14
ప్రత్తిపాడు	15	2	13
గుంటూరుపశ్చిమ	39	8	31
గుంటూరు తూర్పు	29	12	17
నర్సరావుపేట లోక్‌సభ	27	8	19
పెదకూరపాడు	26	15	11
చిలకలూరిపేట	33	7	26
నర్సరావుపేట	25	9	16
సత్తెనపల్లి	22	2	20
వినుకొండ	24	8	16
గురజాల	25	12	13
మాచర్ల	24	9	15
మొత్తం	434	123	311

నేడు పాలీసెట్ పరీక్ష

హాజరు కానున్న 5400 మంది విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు

పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాలకు నేడు నిర్వహిస్తున్న పాలీసెట్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గుంటూరు నగరంలో 11, తెనాలి పట్టణంలో మూడు కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తున్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకూ పరీక్ష నిర్వహిస్తారు. గుంటూరు నగరంలో 4628 మంది, తెనాలిలో 772 మంది మొత్తం 5400 మంది పరీక్షకు హాజరవుతున్నారు. గుంటూరులో గుజ్జనగుండ్ల ప్రభుత్వ మహిళా కళాశాలలో ఎ-బ్లాక్, బి-బ్లాక్, టిజెపిఎస్ కాలేజి, హిందూ కాలేజి, ఏసీ కాలేజి, ప్రభుత్వ మహిళా ఒకేషనల్ కాలేజి, బిహెచ్ డిగ్రీ కాలేజి, బిహెచ్ జూనియర్ కాలేజి, మాజేటి గురవయ్య జూనియర్ కాలేజి, పలకలూరు విజ్ఞాన్ డిగ్రీ కాలేజి, ఏసీ కాలేజీలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. తెనాలి పట్టణంలో కొత్తపేటలోని ఎస్ఆర్ఎస్ఎం బాయ్స్ హైస్కూల్, ఎస్‌డిఐఎం గరల్స్ హైస్కూల్, చినరావూరు పార్క్ వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జూనియర్ కాలేజి సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్షల కోసం ఏర్పాట్లు పూర్తి చేశామని, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని పాలీసెట్ జిల్లా కో-ఆర్డినేటర్, ఎంబిటిఎస్ పాలిటెక్నిక్ కాలేజి ప్రిన్సిపాల్ టి.శేఖర్ సూచించారు.

టిడిపిలో చేరిన డొక్కా మాణిక్యవరప్రసాద్

వైసిపికి, ఆ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా

వార్త మెయిన్‌లో

రూ.15 వేలు దాటిన పసుపు ధరలు

8లో

29న పొన్నూరుకు సిఎం జగన్

ప్రజాశక్తి - పొన్నూరు

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఈనెల 29న సాయంత్రం 3 గంటలకు పొన్నూరులోని రేపల్లె బస్టాండ్ సెంటర్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారని ఆ పార్టీ గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లను వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలసిల రఘురాంతో కలిసి శుక్రవారం పరిశీలించారు. పోలీసులతో చర్చించారు. ప్రత్యేక బస్సుపై నుంచి సిఎం ఎన్నికల ప్రచారం చేస్తారని నాయకులు చెప్పారు.

30న తెనాలికి రానున్న చంద్రబాబు

ప్రజాశక్తి - తెనాలి

సార్వత్రిక ఎన్నికల ప్రచారం నేపథ్యంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈనెల 30న తెనాలి రానున్నట్లు టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక బోస్ రోడ్డులోని జనసేన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయంత్రం ఐదు గంటలకు హెలికాప్టర్లో సుల్తానాబాద్‌కు చంద్రబాబు చేరుకుంటారని, అక్కడి నుంచి ర్యాలీగా వచ్చి మార్కెట్ కూడలిలో జరిగే బహిరంగ సభలో 2లో

చంద్రబాబు పర్యటన వివరాలు వెల్లడిస్తున్న మనోహర్

నిష్పక్షపాతంతో పనిచేయండి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోలీసు యంత్రాంగం నిష్పక్షపాతంతో పనిచేయాలని జిల్లా పోలీసు ఎన్నికల అబ్జర్వర్ అధికారిగా నియమితులైన సత్యార్థ్ అనిరుద్ పంకజ్ కోరారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి తుషార్ దూడితో కలిసి పోలీసు అధికారులతో సమీక్షించారు. ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, అమలు చేయాల్సిన నిబంధనలపై దిశానిర్ధేశం చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అక్రమాలపై కఠినంగా వ్యవహరించాలని, ప్రతి ఒక్కరూ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని చెప్పారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురికావాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈవిఎం రవాణా, స్ట్రాంగ్ రూంలకు సంబంధించిన భద్రతా విషయాలు, సిబ్బందికి సదుపాయాలు, ఇతర విషయాలపైనా అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. గుంటూరు జిల్లాలో ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్లల గురించి క్షుణ్ణంగా చర్చించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వివాదాస్పతులను గుర్తించి వారి ప్రవర్తనల మీద నిఘా ఉంచాలన్నారు.

మాట్లాడుతున్న పరిశీలకులు అనిరుధ్ పంకజ్

ఎన్నికల ప్రచారంలో ఎల్ఐసి ఉద్యోగిపై వేటు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగించి ఇటీవల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎల్ఐసి సంస్థలో రికార్డింగ్ క్లర్కుగా విధులు నిర్వహిస్తున్న మోరబోయిన శ్రీనివాసరావు ను విధుల నుండి తొలగిస్తున్నట్లు (సస్పెన్షన్) ఎల్ఐసి సంస్థ, మచిలీపట్నం డివిజనల్ మేనేజర్ జి సుధాకరబాబు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.నరసరావుపేట మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామానికి చెందిన శ్రీనివాసరావు ఉద్యోగం చేసుకుంటూనే వైసిపిలో చురుగ్గా పనిచేశారు. నరసరావుపేట మండలంలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించే వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. ప్రస్తుతం శ్రీనివాసరావు భార్య సుబ్బాయమ్మ నరసరావుపేట మండల ఎంపిపి గా కొనసాగుతున్నారు.

తెనాలిలో నేడు అంబటి రాయుడు ప్రచారం

ప్రజాశక్తి - తెనాలి

అంతర్జాతీయ క్రికెటర్, జనసేన పార్టీ నాయకులు అంబటి రాయుడు శనివారం తెనాలి నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ విజయం కోరుతూ నందివెలుగు కొలకలూరు కాజీపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించనున్నారు.

స్వాతంత్ర్య సమరయోధుని జయంతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు అడపా రాధాకృష్ణమూర్తి జయంతిని స్థానిక గోరంట్లలోని షిరిడీ సాయి సేవా సమితి ఆశ్రమంలో శుక్రవారం నిర్వహించారు. ఆశ్రమంలో వృద్ధులు, అనాథ పిల్లలకు అన్నదానం చేశారు. ప్రముఖ వైద్యులు ఓ.వి.రమణ మాట్లాడుతూ అడపా రాధాకృష్ణమూర్తి స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారని, కేంద్ర ప్రభుత్వం నుంచి స్వాతంత్ర సమర తామ్రపత్రాన్ని పొందారని గుర్తుచేశారు. ప్రతి ఏటా రాధాకృష్ణమూర్తి జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

కులాల మధ్య చిచ్చు పెట్టడం బాబు నైజం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధిపొందటానికి టిడిపి అధినేత చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు కిషోర్ ఆరోపించారు. గుంటూరులోని చంద్రమౌళి నగర్ వైసిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపిలో మాలలకు జరుగుతున్న అన్యాయంపై చంద్రబాబునాయుడిని కలిసి వివరిద్దామని తాము వెళితే చంద్రబాబు సొంత మీడియా తామంతా మద్దతు ఇస్తున్నట్లు వార్తలు రాశాయని, దీన్ని నమ్మొద్దని కోరారు. తాము వచ్చే ఎన్నికల్లో వైసిపి మద్దతు పలుకుతున్నట్టు తెలిపారు. గుంటూరు పశ్చిమ వైసిపి అభ్యర్థి విడదల రజని విజయంకోసం తాము కృషి చేస్తామన్నారు. సమావేశంలో మాలమహానాడు డి.కెనడి, బి.అనిల్, జి.విజయ్, వి.లూథర్‌బాబు, జె.బాబి, తిరుపాల్ పాల్గొన్నారు.

30న తెనాలికి రానున్న చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొంటారని చెప్పారు. కూటమి సారథ్యంలో రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ఉందని, దానితోపాటు తెనాలి నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికను కూడా చంద్రబాబు సభ ద్వారా వెల్లడిస్తారని చెప్పారు. ప్రత్యేకించి నియోజకవర్గంలోని తెనాలి, కొల్లిపర రెండు మండలాల్లో సమస్యలను గుర్తించినట్లు చెప్పారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో సభా వేదిక ఏర్పాట్లుపై చర్చించామన్నారు. కూటమి పార్టీల సీనియర్ నాయకులు కూడా ఏర్పాట్ల పరిశీలనలో ఉన్నారని స్పష్టం చేశారు. సమావేశంలో కూటమి పార్టీల నాయకులు టి.హరిప్రసాద్, పి.రామకష్ణ, బి.రవికాంత్, డి.మధుబాబు, మహ్మద్ ఖుద్దూస్ పాల్గొన్నారు.

కెల్‌యులో ప్రారంభమైన ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లలో ఇంజనీరింగ్, కోర్సుల్లో ప్రవేశానికై జాతీయ స్థాయిలో నిర్వహించిన కెఎల్ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు వడ్డేశ్వరంలోని వర్శిటీ క్యాంపస్‌లో శుక్రవారం కౌన్సెలింగ్ ప్రారంభమైంది. కెఎల్ ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలో జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన శెట్టిపల్లి జుహి నందన, మలోజి అనీ స్పందనలకు కంప్యూటర్ సైన్స్ విభాగంలో సీటు కేటాయించడంతో పాటు నాలుగేళ్లపాటు నూరుశాతం ఫీజు రాయితీ ఇస్తున్నట్లు ధ్రువపత్రాన్ని అందజేశారు. వీరితోపాటు బొల్లిముంత తేజ్ బాలాజీకి ఎఐ అండ్ డిఎస్‌లో సీటు కేటాయిస్తూ ధ్రువపత్రాన్ని అందజేశారు. అనంతరం వీసీ డాక్టర్ సారధివర్మ మాట్లాడుతూ మెరిట్ విద్యార్థులను ప్రోత్సాహించే లక్ష్యంతో మూడు విడతలుగా జాతీయ స్థాయిలో ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు చెప్పారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు తమ విశ్వవిద్యాలయంలో ప్రవేశాల కోసం ధరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. తమ విద్యా సంస్థలో ఇంజినీరింగ్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 26 నుండి 30వ తేదీ వరకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. తమ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలలో ర్యాంకులు పొందిన విద్యార్థులకు ఉపకార వేతనాల ద్వారా ఫీజుల్లో రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. కౌన్సెలింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎ.జగదీష్ మాట్లాడుతూ కౌన్సెలింగ్‌కు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించిందని చెప్పారు. మెరిట్ విద్యార్థులకు తాము ఫీజు రాయితీలు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు వచ్చిన ర్యాంకులు, ఇంటర్‌లో వచ్చే మెరిట్ మార్కులు, జెఇఇ మెయిన్స్ ర్యాంకుల ఆధారంగా వారు కోరుకున్న విభాగాన్ని పొందవచ్చని వివరించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ప్రో వైస్ చాన్సులర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు, కో-ఆర్డినేటర్ డాక్టర్ టి.పవన్ కుమార్, డీన్‌లు పాల్గొన్నారు.

మలోజి అనీ స్పందనకు ధ్రువపత్రాన్ని అందజేస్తున్న కెఎల్‌యు విసి డాక్టర్ జి.పార్ధసారదివర్మ, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, కౌన్సెలింగ్ చైర్మన్ డాక్టర్ ఎ.జగదీష్ తదితరులు

'విడదల రజని నామినేషన్ చెల్లదు'

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ వైసిపి అభ్యర్థి విడదల రజని నామినేషన్ నిబంధనల ప్రకారం చెల్లదని అయినా అధికారులు ఆమోదించారని, తాము న్యాయపోరాటం చేస్తామని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు, క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ మద్దిరాల మ్యాని తెలిపారు. గుంటూరులోని టిడిపి పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో వారు శుక్రవారం సాయంత్రం మీడియా సమావేశంలో మాట్లాడారు. రజిని నామినేషన్ పూర్తి తప్పులతడక అని శీనివాసరావు ఆరోపించారు. నిబంధనల ప్రకారం ఎన్నికల ఫార్మేట్ లో ఎటువంటి మార్పులు చేర్పులు చేయటానికి ఎవరికి అధికారం లేదన్నారు. అయితే మంత్రి తనకు ఇష్టం వచ్చినట్లు అఫిడవిట్ ను పూర్తిగా మార్చి వేసిందన్నారు. మంత్రి రజిని భర్త కుమారా స్వామికి అమెరికా పౌరసత్వం ఉందని అయినా వ్యవసాయ భూమి కొన్నారని దీనిని అఫిడవిట్‌లో సక్రమంగా చూపలేదన్నారు. ఎన్నికల సంఘనికి ఫిర్యాదు చేశామని, న్యాయం జరగక పోతే కోర్టుకు వెళతామన్నారు. మద్దిరాల మ్యాని మాట్లాడుతూ.... చిలకలూరిపేటలో భారీగా అవినీతికి పాల్పడి, సొంత పార్టీ నేతలకే ఎంపిటిసి,జెడ్‌పిటిసి పదవులు అమ్ముకున్న విడదల రజిని, నేడు గుంటూరు పశ్చిమ నియోజకవర్గంకు వచ్చి అవినీతి సొమ్ముతో రాజకీయం చేయాలనీ చూస్తుందన్నారు.

గుంటూరు వాణి విన్పిస్తా : చంద్రశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

'ల్యాండ్ టైటిలింగ్ పేరుతో ప్రజల పొలాల్లో పునాదిరాళ్లపైన జగన్ ఫొటోలను అతికించుకున్నారని, ఎవరి ఆస్తుల్లో ఎవరి ఫోటోలు అతికించుకుంటారు? ఇదేనా ప్రజా సంక్షేమం?' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి చంద్రశేఖర్ ప్రశ్నించారు. పెదనందిపాడు మండల పర్యటనలో భాగంగా నియోజకవర్గ అసెంబ్లీ ప్రత్తిపాడు టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులుతో కలిసి శుక్రవారం పర్యటించారు. నాగభైరవ పాలెం, జరుగు వారి పాలెం, ఉప్పలపాడు, పరిటాల వారి పాలెం, అన్నవరం, రాజుపాలెం, పాలపర్రు, అభినయని గుంట పాలెం, గిరిజవోలుగుంటపాలెం, గోగులమూడి, కాట్రపాడు, కుసులూరు గ్రామాల్లో ప్రచారం చేశారు. గ్రామాల్లోని పలు అంతర్గత, గ్రామాల్లోకి రాకపోకలు సాగించే రహదారులు ఇబ్బందికరంగా మారాయని, నీటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రజల వినతులు సావధానంగా విన్న తర్వాత పెమ్మసాని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల సహకారంతో వచ్చిన జలజీవన్ మిషన్ నిధులను ఈ జగన్ కేవలం కడపకి మాత్రమే తరలించుకున్నారని విమర్శించారు. టిడిపి అధికారంలోకి రాగానే నివాసాలకు కులాయి కనెక్షన్లు వచ్చేలా కషి చేస్తామని, నకిలీ విత్తనాలు ఎరువులు మార్కెట్లోకి రాకుండా అరికడతామని తెలిపారు. పసుపు, మిర్చి, టొమాటో ఇతర పంటల అభివృద్ధికి సహకరిస్తామని చెప్పార. సిఎస్ఆర్ రాజ్యసభ నిధులతో అభివృద్ధికి పునాది వేస్తానని అన్నారు.

ఎంపీ స్థానానికి 27 నామినేషన్లు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈ 18 నుండి 25 వరకు దాఖలు అయిన నామినేషన్ల ను శుక్రవారం పరిశీలించారు. నరసరావుపేట పార్లమెంట్ స్థానానికి 27 నామినేషన్లు రాగా వివిధ కారణాలతో 8 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. పల్నాడు జిల్లాలోని 7 అసెంబ్లీ స్థానాలకు 179 నామినేషన్లు రాగా 62 నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు కలెక్టరేట్ నుండి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

'టిడిపి హయాంలోనే బిసిలకు మేలు'

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం నాయకులు టిడిపికి మద్ధతు పలికారు. అమరావతి రోడ్డులోని ఒక ఫంక్షన్ హాలులో శుక్రవారం సాయంత్రం జరిగిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గం బిసిల సదస్సులో గుంటూరు లోక్‌సభ టిడిపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, అసెంబ్లీ అభ్యర్థి గల్లా మాధవి పాల్గొన్నారు. పెమ్మసాని మాట్లాడుతూ టిడిపి హయంలోనే బిసిలకు మేలు జరిగిందన్నారు. గల్లా మాధవి మాట్లాడుతూ బిసిలకు వైసిపి వొరగబెట్టిందిఏమీ లేదన్నారు. గత ఐదేళ్లలో పలు ప్రాంతాల్లో బిసిలపై అనేక దాడులు జరిగాయన్నారు. బిసి కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారని అన్నారు. బిసిలకు తగిన గుర్తింపు ఇచ్చింది టిడియేనని తెలిపారు. బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు మాట్లాడారు.

జిల్లా ఎన్నికల అధికారిని కలిసిన పరిశీలకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ, అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను జనరల్ అబ్జర్వర్‌గా నియమితులైన శ్రీహరి ప్రతాప్ షాహి జిల్లా ఎన్నికల అధికారి శివ శంకర్‌ను శుక్రవారం కలిశారు. కమాండ్ కంట్రోల్ రూము, మీడియా సెంటర్ తదితరములు పరిశీలించి తన సూచన సలహాలు అందజేశారు.

అధికారంలోకి రాగానే అమరావతి పనులు : లోకేష్

ప్రజాశక్తి -మంగళగిరి రూరల్

అధికారంలోకి వచ్చాక అమరావతి రాజధాని పనులను యుద్ధప్రాతిపదికన చేపడతామని ఎన్‌డిఎ కూటమి తరుపున మంగళగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నారా లోకేష్ అన్నారు. కృష్ణాయపాలెంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ ప్రభుత్వం అమరావతి పనులు కొనసాగించి ఉంటే లక్షమందికి ఉపాధి అవకాశాలు లభించేవన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఎం, విట్‌లో వేలాది మంది చదువుతున్నారన్నారు. మంగళగిరి నియోజకవర్గాన్ని పాతికేళ్లుగా గెలిచినోళ్లు పట్టించుకోలేదని, ఓడిపోయిన తాను సొంతనిధులతో 29 అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టానని అన్నారు. తాను గెలిచాక నియోజకవర్గంలో భూగర్భ డ్రెయినేజీ నిర్మాణంతో పాటు ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తామన్నారు. కృష్ణాయపాలెం నుంచి పెనుమాక బ్రిడ్జి నిర్మాణం చేపడతామని చెప్పారు. ఇదిలా ఉండగా తాగునీరు, శ్మశానం, ఇళ్లు, తదితర సమస్యలను స్థానికులు లోకేష్ దృష్టికి తెచ్చారు. జాతీయ రహదారికి భూములిచ్చిన రైతులకు న్యాయం చేయాలని కోరారు. పూర్తయిన టిడ్కో ఇళ్ల అప్పగించకపోవడంతో రుణంపై వడ్డీభారం పడుతోందన్నారు. లారీలపై గ్రీన్ ట్యాక్స్, పన్నుల భారం తగ్గించాని కోరారు. ఇదిలా ఉండగా దుగ్గిరాల మండలం పెదకొండూరు, పెదపాలెం మోరంపొడి గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమంలో లోకేష్ మాట్లాడారు. అధ్వానంగా ఉన్న రహదార్లు ఇతర అంశాల్లో వైసిపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పారు. సిహెచ్.నాగేశ్వరావు, పి.శ్రీనివాసరావు, కె.అరుణ, పి.కృష్ణప్రసాద్, టి.అశోక్, పి.గణేష్, పిచ్చయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి- మేడికొండూరు

నిజకర వాహనం లారీ ఢీకొని ఒకరి మతి చెందగా మరొకరికి గాయాలైన ఈ సంఘటన మండల కేంద్రమైన మేడికొండూరు జిల్లా పరిషత్ హై స్కూల్ సమీపంలోని బ్రిడ్జి వద్ద శుక్రవారం సాయంత్రం జరిగింది.గుంటూరు నుండి సత్తెనపల్లి వైపు వెళుతున్న లోడు లారీ, సత్తెనపల్లి వైపు నుండి గుంటూరు వైపు వస్తున్న బైకు ను బలంగా ఢీ కొట్టింది. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న కోడి శ్రీను (40) తీవ్ర గాయాలు పాలై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మహిళకు గాయాలు కాగా స్థానికులు ఆసుపత్రికి తరలించారు. జరిగిన ప్రమాణ సంఘటనపై మేడికొండూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మృతుడుశ్రీనివాసరావు

IN THE COURT OF THE HONOURABLE ADDITIIONAL SENIOR CIVIL JUDGE: NARASARAOPET
I.P.No.20 OF 2024

Between:
Maddi Sudheer Gupta, S/o. Venkata Subba Rao, Hindu, aged about 33 years, R/o. H.No.6-377/36, Flat No.406 Vasavi Nagar, Srimitra Heights , Near New Police Station, H/o. Purusothapatnam, Chilakaluripet town and Mandal, Palnadu District, Cell No: 90309 03818 ....Petitioner

And

1. Vemula Kondalu, @ Badri S/o. Yedukondalu, Hindu, aged about 45 years, R/o.D.No.29-120, Vadderapalem, Near Tower Clock, Chilakaluripet town and Mandal, Palnadu District, Cell No:8247518156
2)Shaik Mahammad @ Pandla Mahammad,S/o. Vengala Saheb, aged about 60 Years, R/o.D.No.16-393, Kalamandir Centre, Chilakaluripet town and Mandal, Palnadu District, Cell No.8885993239
3)Dhulipalla Baji, S/o. Babar , aged about 28 years, R/o.D.No. 22-12 Komatinenivaripalem Village, Chilakaluripet town and Mandal, Palnadu District, Cell No.8919671227
4)Vankayala Hari Babu, S/o. Lakshminarayana, aged about 50 years, R/o.D.No. 14-86/1, Uppumagulu Village, Ballikurava Mandal, Bapatla District, Cell No.6301649367
5)Atmakuru Rama Krishna, S/o. Ankaiah, aged about 65 years, R/o. D.No.16-204, Vusa Subbaiah gari Street, Near Sivalayam, besides Prestige Exclusive Show Room, Chilakaluripet town and Mandal, Palnadu District, Cell No.9290573718,
6)Pattan Sai Baba, S/o. Khadar Vali, aged about 50 years, R/o.D.No.27-162 , Besides Shadikhana, M.R.O. Office Back side, Chilakaluripet town and Mandal, Palnadu District, CellNo.9392057822
7)Byra Venugopala Krishna, S/o. not known ,aged about 45 years, R/o.D.No.35-360, Purusothapatnam, Chilakaluripet town and Mandal, Palnadu District, Cell No.7981808479
8)Tiyyagura Peri Reddy, S/o. Venkatewara Reddy, aged about 60 years, R/o.D.No. 6-165, Back side of Krishnamahal Theatre,Vasavi Nagar, Chilakaluripet town and Mandal, Palnadu District, Cell No.9849673270
9)Pasumarthi Murali Krishna, S/o. Surya Prakasha Rao, aged about 40 years, R/o.D.No. 23-262 , Chowtra Centre, Opp. Central Bank, Chilakaluripet town and Mandal, Palnadu District, Cell No.9848123954
10) Syed Mahammad Ali, S/o. note known , aged about 40 years, R/o.D.No. 11-154 , Gurrala Chavidi, R.K. Kirana Shop, Turpu Malapalle, Chilakaluripet town and Mandal, Palnadu District, Cell8309834100
11)Maddi Suresh , S/o. Venkata Subba Rao,aged about 33 years, R/o. D.No.6-377/36,Chilakaluripet town and Mandal, Palnadu District, Cell. No.9848102366
12) G.Subba Reddy, S/o. Ramana Reddy, aged about 45 years, C/o.Bajaj Finance Corporation, D.No. 5-781, Chilakaluripet town and Mandal, Palnadu District, Cell No. 9948591859 13) Nallamalli Ravi Kuamr, father's name not known, aged about 45 years, C/o. Sri Sai Harshit Enterprises, D.No.5-6-26, Pothin Raja Gopala Rao Street, Opp. To Lalitha Bar, Near Chopra Hospital, Chittinagar, Vijayawada, CellNo.9866469553
14) Venu, S/o.Father's name not known, aged about 40 years, C/o. Sri Sai Manikanta Decorations, R/o.D.No.1140113, Pulipativari Street, Vijayawada town , N.T.R. District Cell No.8330956680
15)Yakkala Sekhar, S/o. Siva, aged about 40 years, C/o. Om Siva Sai Traders, R/o.D.No. 1-4/2-4, Hemadri Chalapathi Rao Street, 2 nd line, Kamakotinagar, Vidyadharapuram Vijayawada,-520012 District, Cell No.9948591959
16) Puvvada Amarnadh , S/o. Father's name not known,Hindu, aged about 50 years, C/o. Satyanarayana Rope Merchants, D.No. 23-1-164, Main Road,Near Fruit Market, Guntur Town and District, Cell9849066359
17) Yakkala Srinivasa Rao, S/o. Subba Rao, aged about 55 years, R/o.1-3/27-13/C, C/o. Srinivasa Booms Merchants, Muvvalavari Street, Main Road, Vidyadharapuram, Vijayawada, 522012 Cell : 9440571025
18) K. Ramesh, S/o. Father' s name not known,Hindu, aged about 33 years, C/o. Raghavendra Booms, R/o. D.NO.20-8-108, Md. Raju Estate, Sangadigunta, Guntur Town, Cell No.7569739175
19) Gonuguntala Satyanarayana, S/o. Father's name not known, Hindu, aged about 45 years, C/o. Balaji Enterprizes R/o.Door No.11-25-191, Main Bazaar, Vijayawada Cell No.9848114062
20) M. Sri Divya , Wife of note known, R/o. D.No. 1-110, Ippatam Village, Magalagiri Mandal, Guntur District, Cell. 9490789108
21) P. Madhu S/o. Father's name not known,C/o. Sri Madhu Fancy & on line services, R/o.D.No.14-96/1, Sarada High School Road, Beside Kamamma Temple, Chilakaluripet town and Mandal, Cell No.93471221
22) Mottukadu Kaja Raicken Patti , S/o. Father's name not known, aged about 47 years, C/o. Kaniskha Rope Suppliers, rep. R/o.D.No. 22/18-A, Kadavayampati, Taluka, Salem District, Pin Code No. Cell No.9887715485, 9003445485
23) Tata Sreenu , S/o. Father's name not known Hindu, aged about 60 years, R/o.D.No.2-110, Kollalapudi Village, Bapatla District. Cell No.8499809291
24) Yarlagadda Sreenu, S/o. Father's name not known, aged about 47 years, R/o.D.No.2-115, Kollalapudi Village, Bapatla District. Cell No.9951186875
25) Shaik Divan Khan, S/o. Share Khan, Muslim, aged about 40 years, Near Divan Housing Finance Corporation Limited, Upstair of Axis Bank, Brodiept,3rd line , 7th Cross Road, Guntur town

.. Respondents

పై నెంబరు పిటీషనర్ తనను ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయించమని కోరుతూ ఇన్సాల్వెన్సీ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటిషన్ పై ఎవరికైనా ఆక్షేపణలు వున్న యెడల శ్రీ పై కోర్టువారి ఎదుట ది. 06-05-2024న ఉదయం 10-30 గం.ని లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెనని కోర్టువారి ఉత్తర్వులతో ఇందుమూలంగా తెలియపర్చటమైనది.

కోర్టువారి ఉత్తర్వులతో వాయిదా ది.6-05-2024

యర్రంరెడ్డి సీతారామిరెడ్డి,
అడ్వకేట్ అండ్ పబ్లిక్ నోటరీ,
ప్రకాష్ నగర్, నరసరావుపేట.

మద్యం స్వాధీనం.. అదుపులో ఒకరు

ప్రజాశక్తి-తాడికొండ

స్థానిక అడ్డరోడ్డు వద్ద అక్రమంగా మద్యం కలిగి ఉన్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటన శుక్రవారం చోటుచేసుకుంది సిఐ ప్రభాకరరావు వివరాల ప్రకారం పొన్నెకల్లుకి చెందిన రామకృష్ణారెడ్డి అడ్డరోడ్డు వద్ద అనుమానాస్పదంగా ఉండడం గమనించి తనిఖీ చేయగా అతని వద్ద 96 మద్యం సీసాలు ఉన్నాయి. మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

మాట్లాడుతున్న చదలవాడ అరవిందబాబు

'దళితులకు పెద్దన్నగా చంద్రన్న'

ప్రజాశక్తి - నరసరావుపేట

దళిత ద్రోహి జగన్ రెడ్డిని గద్దె దించి దళితులకు అండగా నిలిచే చంద్రన్న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామని కూటమి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి చదలవాడ అరవింద బాబు అన్నారు. స్థానిక కపిలవాయి విజయ్ కుమార్ కల్యాణ మండపంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలాని ఆధ్వర్యంలో జనసేన ఎస్సీ నేతల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. దళితులకు చెందిన 27 సంక్షేమ పథకాలు రద్దు చేశాడని ధ్వజమెత్తారు.దళితులపైనే అట్రాసిటీ కేసు నమోదు చేసిన దుర్మార్గుడు జగన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత సంక్షేమ పథకాలు,స్వయం ఉపాధి పథకాలు రద్దుచేసి చివరికి దళితులకు చెందిన భూముల్ని కూడా లాక్కున్నారని మండిపడ్డారు.కోడి కత్తి డ్రామాతో దళిత బిడ్డను ఐదేళ్లపాటు తల్లిదండ్రులకు దూరం చేశారన్నారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసిన అనంతబాబును వెంటేసుకుని తిరుగుతున్నాడని విమర్శించారు.మాస్కు అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్ ను వేధించి చంపారని అన్నారు. దగాకోరు జగన్ని, అతని పెత్తందారి విధానాలను భూస్థాపితం చేసేందుకు ప్రతి ఒక్క దళిత బిడ్డ ముందుకు రావాలని అరవింద బాబు పిలుపు నిచ్చారు.

టిడిపి ముఖ్య నేతల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - నరసరావుపేట

స్థానిక టిడిపి కార్యాలయంలో ముఖ్య నేతల ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్,ఎమ్మెల్సీలు చిరంజీవి రావు,జంగా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో డాక్టర్ చదలవాడ అరవింద బాబును కలిశారు. ఎన్నికల

ప్రణాళిక, ప్రచారం,భవిష్యత్ ప్రణా ళికలు, పలు అంశాలపై ఈ సమా వేశంలో చర్చిం చారు. నరసరావుపేటగడ్డ పై కూటమి జెండా ఎగురుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.జగన్ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అరాచకాలు, అకృత్యాల పై చర్చించారు.ఎన్నికల వ్యూహాలు, ముఖ్యమంత్రి జగన్ చేయబోయే కుట్రల గురించి ప్రజలకు వివ రంగా తెలియజేయాలని మాట్లాడారు.

గురజాల నుండి పోటీకి 13 మంది అభ్యర్థులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

గురజాల నియజకవర్గం నుండి 25 నామినేషన్‌లు గాను 13 మంది అభ్యర్థులు ఎన్నికలలో పోటికి అర్హులు అయ్యారని గురజాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రమణకాంత్‌రెడ్డి శుక్రవారం తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ గురజాల నియోజకవర్గం నుండి మెత్తం 37 నామినేషన్‌లు ధాఖలు అయ్యాయని ఆయన తెలియజేశారు.శుక్రవారం నామినేషన్‌లు స్క్రూనిటిలో మెత్తం 25నామినేషన్‌లు 13మంది అభ్యర్థులు ఆమోదించినట్లు తెలిపారు. 12 నామినేషన్‌లు తిరస్కరించబడ్డాయని పేర్కొన్నారు.అందులో 1సబ్‌స్ట్యూట్ అభ్యర్థి అని మరోకరు అన్‌రిజక్టెడ్ పార్టీ నుండి నామినేషన్ వేశారని పదిమంది ప్రపోజర్ల సంతకాలు కూడ లేవని తెలిపారు.మరో 3 నామినేషన్‌లలో అఫిడివిట్‌లలో లోపాలు ఉన్నాయని మరో 7అన్‌రిజక్టెడ్ పార్టీ నుండి ప్రమాణం లేని కారణంగా తిరస్కరించబడ్డాయని తెలిపారు. నామినేషన్ ఆమోదించబడిని నామినేషన్‌ల వివరాలు తెలుపుతూ గుర్తింపు పొందిన జాతీయ,రాష్ట్ర పార్టీల నుండి 4నామినేషన్‌లు,గుర్తింపులేని రిజస్టర్ కాబడిని పార్టీల నుండి మరో 4నామినేషన్‌లు అలాగే మరో 5 స్వంతంత్ర అభ్యర్థుల నామినేషన్‌లు ఆమోదించబడ్డాయని పేర్కొన్నారు. నామినేషన్ వేసిన అభ్యర్థులందరికి వారు వేసిన నామినేషన్‌కు సంభందించి ఉన్న లోపాల గురించి అందరికీ సమా చారం అందించామని ఉన్న లోపాలను సరిచేసుకునేందుకు కూడ అవకాశం కల్పించామని తెలిపారు. ఈ నెల 29వ తేధీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ విత్‌డ్రాకు సమయం ఉంటుందని వివరించారు.

పెదకూరపాడులో 11మంది అభ్యర్థులు

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా 11 మంది అభ్యర్థులు నామినేషన్లు గెలిచినట్లు ఆర్వో శ్రీరాములు తెలిపారు. శుక్రవారం నామినేషన్లపై స్క్రూట్ ని జరిగింది. మొత్తం 51 నామినేషన్ లో వేశారు. వాటిలో 36 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. 11 మంది అభ్యర్థుల నామినేషన్లు 15 దరఖాస్తులు ఆమోదం పొందాయని ఆయన తెలిపారు. వీటిలో టిడిపి అభ్యర్థిగా భాష్యం ప్రవీణ్,వైసిపి అభ్యర్థిగా నంబూరు శంకరరావు, కాంగ్రెస్ అభ్యర్థిగా పమిడి నాగేశ్వరరావు మిగిలిన వారు ఇండిపెండెంట్ గా ఉన్నట్లు ఆయన వివరించారు.

మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	59,655
మిర్చి ఎగుమతి	:	62,153
మిర్చి నిల్వ	:	42,701

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,000 - 18,000
నెం.5	10,000 - 15,500
273	12,000 - 14,000
341	8,000 - 17,000
4884	11,000 - 13,000
సూపర్ 10	10,000- 12,000
నాన్ ఎసి	
తేజ	8,000 - 20,000
బడిగి	8,000 -17,000
దేవనూరు డీలక్స్	8,500 -15,500
తాలుకాయలు	5,000 - 11,000

విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం అన్నదానం

ప్రజాశక్తి-వినుకొండ

విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో శుక్రవారం భవన ఆవరణలో జి. విశ్వనాథం, వెంకట సుబ్బలక్ష్మి ల వితరణతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని దానిలో భాగంగానే శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు.

వైసిపి ఆధ్వర్యంలో 5న గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-విజయపురిసౌత్

వైసిపి ఆధ్వర్యంలో మే 5 న మాచర్ల పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో జరగనున్న గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్ కోరారు. శుక్రవారం విజయపురిసౌత్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిఎం జగన్ పాలనలో గిరిజనులు ఆర్థికంగా, రాజకీయంగా బలపడ్డారని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో గిరిజనులంతా వైసిపి కి ఓటు వేయాలని కోరారు

డాక్యుమెంట్స్ పోయినవి

దేగల శ్రీనివాసరెడ్డి తండ్రి: పోలిరెడ్డి, వసంత రెసిడెన్సీ,ఫ్లాట్ నెం: 511, శ్రీ లక్ష్మీనరసింహ కాలనీ, మంగళగిరి, గుంటూరు జిల్లా. తెనాలి సబ్ డి.దస్తావేజు నెంబర్: 3278/2010 లోని చ॥గ॥ 96-66లు స్థలానికి సంబంధించినటువంటి ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ ఇంటి నుండి మంగళగిరి సెంటర్ కు జిరాక్స్ తీసుకునేందుకు బైక్ పై వెళుచుండగా ఆరోగ్యశ్రీ మిశ్రా డాబా దగ్గర మార్గమధ్యములో పోయినది. తిరిగి ఎంత వెతికిన దొరకలేదు. దొరికిన వారు ఈ క్రింది నెంబర్ కు తెలియజేయగలరు.

దేగల శ్రీనివాస్ రెడ్డి S/o పోలిరెడ్డి
సెల్ నెం: 9160903473

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన శ్రీమతి చెట్టి విజయలక్ష్మి భర్త : (లేటు) నాగ మల్లేశ్వరరావు గారి సూచనల మేరకు... నా క్లయింటు భర్త చెట్టి నాగ మల్లేశ్వరరావు గారు ది. 21-01-2024న మరణించినారు. సదరు నాగ మల్లేశ్వరరావు గారికి చెందిన యావదాస్తికి సంబంధించిన ఏకైక వారసురాలు / లీగల్ హెయిర్ చెట్టి విజయలక్ష్మి గారు మాత్రమే అని తెలుపుతున్నాము. అలా కాదని ఎవరైనా సదరు ఆస్తిని అన్యాక్రాంతం చేయాలని చూసిన అవి చెల్లనేరవు మరియు అట్టివారు శిక్షార్హులవుతారు.

ఇట్లు
నూతలపాటి సుబ్బారావు
అడ్వకేట్,
అంకిరెడ్డిపాలెం, గుంటూరు.
సెల్ : 9666259766

చలివేంద్రాలను ప్రారంభించిన జెసి

ప్రజాశక్తి-మాచర్ల

వేసవి మండుటెండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రిటర్నింగ్ అధికారి, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ సూచించారు. పట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం, రింగ్ రోడ్డు సర్కిల్, ఆర్‌టిసి బస్టాండ్ ప్రాంతం, నెహ్రూనగర్ ప్రధాన రహదారి యందు శుక్రవారం ఉదయం చలివేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ వేసవిలో ఎక్కువ నీరు త్రాగితే వడదెబ్బ తగలదని వివరించారు. వేసవి కాలంలో తీసుకునే జాగ్రత్తలు పాటిస్తూ, ఎంతో అవసరం అయితేనే ఎండ టైమ్‌లో ప్రజలు బయటకు రావాలన్నారు. కార్యక్రమంలో తహశీల్ధార్ మంజునాథ్‌రెడ్డి, కమిషనర్ దేవళ్ళ వెంకటదాసు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో చదలవాడ అరవిందబాబు

'సూపర్ సిక్స్'తో సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే మినీ మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు పథకాలతో అర్హులందరికీ లబ్ధి చేకూరుతుందని నరసరావుపేట కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఆయన కుమార్తె డాక్టర్ అమూల్య అన్నారు. జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో 5వ వార్డులో డాక్టర్ చదలవాడ అరవిందబాబు,8,9 వార్డులలో డాక్టర్ అమూల్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల గురించి వివ రించారు. 5 వార్డులో 20 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరాయి. ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. రాష్ట్రాభివద్ధి కోసం శ్రమిస్తున్న టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుకి రాష్ట్ర ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసిందన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం రావాలంటే కూటమి అధికారంలోకి రావాలని సూచించారు. సూపర్ సిక్స్ పథకాలు,వద్ధులకు రూ 4 వేలు పెన్షన్, దివ్యాంగులకు రూ 6 వేలు ,డ్వాక్రాకు రూ 10 లక్షల వరకు సున్నా వడ్డీ రుణాలు,ఆడబిడ్డ నిధి,తల్లికి వందనం,ఉచిత ప్రయాణం,ఉచిత గ్యాస్ సిలిండర్లు,బీసీ రక్షణ చట్టం గురించి వివరించారు. కూటమి ప్రభుత్వంతోనే ప్రజాస్వామ్య రక్షణ సాకారమవుతుందన్నారు.

ప్రచారంలో డాక్టర్ చదలవాడ అమూల్య

బిజెపి తొత్తులను ఓడించండి

పిడుగురాళ్ల మండలంలో ప్రచారం నిర్వహించిన ఇండియా వేదిక నాయకులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

బిజెపి కూటమికి మద్దతుగా ఉన్న టిడిపి ,జనసేన పార్టీలను, దానికి తొత్తుగా ఉన్న వైసిపిని ఓడించి ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్, సిపిఎం శ్రేణులు పిడుగురాళ్ల మండలంలో శుక్రవారం పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ గురజాల నియోజకవర్గ అభ్యర్థి తియ్యగూర యలమంద రెడ్డిని, నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అలెగ్జాండర్ సుధాకర్‌ని గెలిపించాలని కోరుతూ గుత్తికొండ, జూలకల్లు పందిటివారిపాలెం, చిన్న అగ్రహారం, పెదగ్రహారం, చెన్నయి పాలెం తదితర గ్రామాల్లో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ఎన్నికల ప్రచారం చేశారు.

ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తానని చెప్పి తిరుపతి వెంకన్న సాక్షిగా అమరావతి రాజధానికి మంచినీళ్ల ,మట్టి ప్రజల ముఖానికి కొట్టి మోసం చేశారని విమర్శించారు. ప్రభుత్వ పరిశ్రమ విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ చేయడం సిగ్గుచేటని ,నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు, కార్మిక చట్టాలను సవరణ చేస్తూ, ఉన్న హక్కులను కూడా హరించేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రతి పేద మహిళలకు లక్ష రూపాయలు ఆదాయం వచ్చే విధంగా, ప్రతి పేద ప్రజల ఐదు లక్షలు రూపా యలతో ఇల్లు కట్టించి సొంతింటి కల నెరవేరుస్తుం దని, వ్యవసాయం గిట్టుబాటు గాక, అప్పుల పాలైన రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అమలు చేస్తుందని, సామాజిక పింఛన్లు వృద్ధాప్య పెతంతు వితంతువులకు రూ.4000, వికలాంగు లకు రూ.6000 చేస్తుందని, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తుందని అన్నారు.

కమ్యూనిస్టులు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో సిపిఎం ,కాంగ్రెస్ కార్యకర్తలు ఢీకొండా వెంకటేశ్వర్లు, షేక్ బాబు, కోటిరెడ్డి, రామకృష్ణ, లింగయ్య ,రమణ, లక్ష్మి, అంకమ్మ, గోవిందు, కృష్ణ ,శ్రీను భాష, సైదాబీ పాల్గొన్నారు.

గురజాలకు ప్రత్యేక మేనిఫెస్టో : యరపతినేని శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

గురజాల నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక మ్యానిఫోస్టో ఏర్పాటు చేశామని గురజాల ఉమ్మటి కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో జోరు పెంచారు.శుక్రవారం మండలంలోని పందిటివారపాలెం,చిన్న ఆగ్రహారం, చెన్నాయిపాలెం, పెదఆగ్రహారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత గురజాల అభివృద్ధి జరగలేదని ఈ నియోజకవర్గం కోసం అధిష్టానంతో పాటుగా సొంతంగా మేనిఫెస్టో ఏర్పాటు చేశామని తెలిపారు.అభివృద్ధి జరగాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. అలాగే, టిడిపి పార్లమెంట్ ఉమ్మడి కూటమి అభ్యర్థిగా లావు శ్రీకృష్ణ దేవరాయలును గెలింపిచాలని తెలియజేశారు. రాష్ట్రంలో టిడిపి అధికారం లోకి రావాలని, నారా చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి చేయడానికి ప్రతి ఒక్కరూ వారి ఓటును సైకిల్ గుర్తుపై వేసి కూటమిని గెలింపించాలని కోరారు.

'ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలివ్వని ఏకైక సిఎం'

ప్రజాశక్తి-వినుకొండ

మాలల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు

రాష్ట్ర చరిత్రలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి కూడా రుణాలివ్వని ఏకైక చెత్త సిఎం జగన్ రెడ్డి మాత్రమేనని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. స్థానిక వై కన్వెన్షన్ హాలులో శుక్రవార నిర్వహించిన మాలల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా జివి, రాష్ట్ర ఏ.ఎన్.పి.ఎస్ ప్రెసిడెంట్ జి.చార్వా,రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు గోద జాన్ పాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ జగన్ సిఎం అయిన తర్వాత 5 వేల మంది దళితులపై దాడులు జరిగాయని, అనేక మందిని హత్య చేసి పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. దళితులపై దాడులు చేసి వారిపైనే కేసులు పెట్టారని, ఇలాంటి దుర్మార్గపు పాలన చరిత్రలో ఎక్కడా చూడలేదన్నారు. తాను రాజ కీయాల్లోకి వచ్చింది మొదలు ఎల్లప్పుడు అండగా ఉన్న మాలల మేలు ఎప్పటికీ మరిచిపోనన్నారు. 2009, 2014లో రెండు సార్లు ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించిన విషయాన్ని గుర్తుచేశారు. ఎస్సీలకు జగన్ రద్దు చేసిన 27 సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం రాగానే పునరుద్ధరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ ఐదేళ్లలో ఎమ్మెల్యే బొల్లాపై విమర్శలు చేశారు. కూటమి అధికారంలోకి రాగానే పేదలందరికీ రెండు సెంట్ల స్థలం ఇచ్చి ఎన్టీఆర్ కాలనీల్లో ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాయితీ రుణాలు ఇప్పించే బాధ్యత కూడా తనదేనని అన్నారు. సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ అందేలా చూసి వారి చదువులకు చేయూతనిస్తామన్నారు. మాల కాలనీలు, దళిత వాడల్లో సామాజిక భవనాలు నిర్మించి ఇస్తామని చెప్పారు. దళితుల కోసం రూ.10 లక్షల చొప్పున కేటాయించి శ్మశానవాటికలు ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మతోటి పౌలు, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్రు విజయ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకుల రాజశేఖర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడిపూడి ఏసురత్నం, నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు గుంటూరు ఆశీర్వాదం, జంగా కష్ణ, రుద్రపాటి రాజు, కనుమల అంకారావు, కొట్టి ఆంజనేయులు, కొమ్మతోటి కేశవ,మీసాల ప్రసాదు, కారంపూడి మైనర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం

9 తిరస్కరణ : రిటర్నింగ్ అధికారి

ప్రజాశక్తి-మాచర్ల

మే 13న మాచర్ల అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలలో పోటి చేసేందుకు అందిన నామినేషన్స్‌లో స్క్రూటీని అనంతరం టిడిపి, వైసిపి, కాంగ్రెస్ తదితర ప్రధాన పార్టీల అభ్యర్థులతో కలిపి మొత్తం 15 నామినేషన్లు ఆమోదం పొందినట్లు రిటర్నింగ్ అధికారి, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఆయన తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి, వైసిపి పార్టీ అభ్యర్థి పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టరు యరమల రామచంద్రారెడ్డి తదితర 15 నామినేషన్లు ఆమోదం పొందినట్లు వివరించారు. 9 నామినేషన్స్‌ను నిబంధనల మేరకు తిరస్కరించినట్లు తెలిపారు. శనివారం నుండి ఈ నెల 29వ తేదిలోపు పోటి నుండి విరమించుకునే వారు విత్‌డ్రా చేసుకోవచ్చునని తెలిపారు.

అధ్యాపకురాలు తీర్జాను సన్మానిస్తున్న కాలేజీ సిబ్బంది

న్యూటన్స్ కళాశాల అధ్యాపకరాలుకి డాక్టరేట్

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మాచర్ల పట్టణం సమీపంలోని న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల లో ఇంగ్లీష్ అధ్యాపకురాలుగా పని చేస్తున్న తీర్జా ఇంగ్లీషులో పిహెచ్‌డి సాధించారు. తీర్జా మా 'కింగ్ ఆఫ్ ఉమెన్ మేకింగ్ ఇన్ శశి దేశ్పందే నోవెల్స్ ఆఫ్ ని వుమన్ ఇన్ షాషి దేక్ ప్రాందెం' నవలలపై తన పరిశోధన అంశాన్ని సమర్పించారు. ఆమె తమిళనాడు లోని కోయంబత్తూరు లో గల భారతీయ యూనివర్సిటీ నుంచి ఏప్రియల్ 2024 ఏప్రిల్ 17న తన పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ఈ మేరకు యూనివర్శిటి డాక్టరేటును ప్రధానం చేశారు. తీర్జాకు డాక్టరేట్ రావడం కళాశాలకు ఎంతో గర్వకారణమని కళాశాల సెక్రెటరీ,కర్సపాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి కొనియాడారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి అభినందనలు తెలిపారు.

చెప్పిన ఉద్యోగాలు వచ్చే వరకూ నిరుద్యోగ భృతి

జీవీకి మద్దతుగా కొడుకు హరీష్ ప్రచారం

ప్రజాశక్తి-వినుకొండ

రాబోయే ప్రజా ప్రభుత్వంలో యువ తకు 20 లక్షల ఉద్యో గాలతో పాటు, అవి వచ్చే వరకు వారికి నెలకు రూ. 3 వేల నిరుద్యోగ భృతి లభిస్తుందన్న విషయాన్ని అంతా గుర్తు పెట్టుకోవాలనివినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు కొడుకు హరీష్ అన్నారు. శుక్రవారం వినుకొండ 22వ వార్డులో హరీష్ ప్రచారం నిర్వహించారు.

ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అయిదేళ్లుగా నోటిఫికేషన్లు లేక, ఉద్యోగాల్లేక అల్లాడిపోతున్న యువతరం కష్టాలు గమనించే యువగళం పేరుతో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఈ హామీని పొందుపరిచినట్లు చెప్పారు.

కురగల్లు, నీరుకొండ గ్రామాలపై వివక్ష

- తీవ్రంగా ఇళ్ల స్థలాల సమస్య, తాగునీటికీ కటకటే
- ఏళ్ల తరబడి సమస్యలను విస్మరించిన పాలకులు
- ఇంటింటి ప్రచారంలో సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు
- పలు ప్రాంతాల్లో సిపిఎం శ్రేణుల విస్తృత ప్రచారం

నిడమర్రులో వృద్ధుని చేతిలో జెండా పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న జొన్నా శివశంకరరావు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి పడమర దిక్కున ఉన్న గ్రామాలు వివక్షతకు ఎందుకు గురయ్యాయని, దీనికి పాలకులు సమాధానం చెప్పాలని ఇండియా బ్లాక్ తరుపున మంగళగిరి నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు ప్రశ్నించారు. కురగల్లు, నీరుకొండ గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నెట్టబడ్డాయని, కనీస సదుపాయాలు కల్పించలేకపోయారని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం మండలంలోని కురగల్లు, నిడమర్రు, బేతపూడి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. తనతోపాటు గుంటూరు ఎంపీగా పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ కనీసం రోడ్లు కూడా లేని పరిస్థితి ఈ గ్రామాల్లో ఏర్పడడం సిగ్గుచేయటన్నారు. ఇళ్ల స్థలాల సమస్య, పట్టాల సమస్య తీవ్రంగా ఉందన్నారు. గ్రామాల్లో నీటి కొరత ఉందని, పాలకులు ముందుచూపుతో వ్యవహరించలేదని చెప్పారు. కొన్ని గ్రామాల్లో శ్మశాన వాటికలు ఏర్పాటు చేయలేకపోయారని అన్నారు. రాజధాని ప్రాంతాన్ని, రైతులను మోసం చేసిన వైసిపి ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. మతోన్మాద బిజెపి ప్రభుత్వంతో జతకట్టిన టిడిపి, జనసేన, పార్టీలకు ఓట్లతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎప్పుడు ముందుండి, సమస్యలను పరిష్కరించే అంతవరకు పోరాడే ఎర్రజెండా పార్టీలను గెలిపించుకోవాలని కోరారు. అమరావతి రాజధాని ఇక్కడే ఉంటదని గత ఎన్నికలకు ముందు చెప్పిన జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల్లో గెలిచి అధికారం చేపట్టిన తర్వాత మూడు రాజధానుల పేరుతో నాటకాలాడి అభివృద్ధి లేకుండా చేసి రాష్ట్రాన్ని, రాజధాని ప్రాంతాన్ని నాశనం చేశారన్నారు. ఇప్పుడు మరల మూడు రాజధానుల పేరుతో పరిపాలన వికేంద్రీకరణ అని రాజధాని ప్రాంతాన్ని మరొక్కసారి రాజధాని ప్రాంత గ్రామ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రచారంలో సిపిఎం రాష్ట్ర నాయకులు నర్సింహారావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, ఆయా పార్టీల నాయకులు ఎం.భాగ్యరాజు, జె.జాన్‌బాబు, కె.వెంకటేశ్వర్లు, కె.నాగేశ్వరరావు, జి.నాగేశ్వరరావు, కె.ప్రకాశరావు, కె.వీరనారాయణ, వి.వెంకటేశ్వరరావు, డి.శ్రీనివాసరావు, పెద్దిరాజు డి.గణేష్ పాల్గొన్నారు.

మంగళగిరిలో ప్రచారం

తాడేపల్లిలో ప్రచారం

ఇప్పటంలో ప్రచారం

ప్రజాశక్తి - మంగళగిరి

పేద ప్రజల సమస్యల పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం సీనియర్ నాయకులు పి.బాలకృష్ణ అన్నారు. పట్టణంలోని సూర్యనారాయణ నగర్‌లో ఇండియా బ్లాక్ తరపున సిపిఎం అభ్యర్థిగా మంగళగిరి నియోజవర్గం నుంచి జొన్న శివశంకరరావు, గుంటూరు పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ విజయాలను కాంక్షిస్తూ విస్తృత ప్రచారం చేశారు. సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, నాయకులు ఎ.నికల్సన్, కాసిం షహిద్, కె.సహిబ్, నవిత, పవన్, యశ్వంత్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

ఇండియా వేదిక తరపున మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న జొన్నా శివశంకరరావు, పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జంగాల అజయ్‌కుమార్‌కు ఓట్లు వేసి గెలిపించాలని బ్రహ్మానందపురం, ప్రకాష్‌నగర్, ఇఎస్‌ఐ ఆసుపత్రి, ఉండవల్లి సెంటర్ తదితరు ప్రాంతాల్లో సిపిఎం కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, నాయకులు వి.దుర్గారావు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వం, దానికి వంత పాడుతున్న టిడిపి, జనసేన, వైసిపిలను ఓడించాలని పిలుపునిచ్చారు. వామపక్ష అభ్యర్థులను గెలిపించి ప్రజా సమస్యల పరిష్కారమయ్యే విధంగా తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో ఎన్.దుర్గారావు, వి.శాస్త్రి, నరసింహారావు, యేషయ్య, తులసమ్మ, నవనీతం, డి.విజయ్, వై.శ్రీనివాసరావు, కె.బాబూరావు, బి.రామారావు, ఫిరోజ్, చిన్ని పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ప్రజా సమస్యల పరిష్కరించేది ఎర్రజెండా మాత్రమేనని సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి డి.వెంకటరెడ్డి అన్నారు. వామపక్ష అభ్యర్థులను, ఇండియా కూటమిని గెలిపించాలని కోరుతూ సిపిఎం నాయకులు ఇప్పటం గ్రామంలో ప్రచారం చేశ్శారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. మంగళగిరి శాసనసభ సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావును సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌ను కంకి కొడవలి గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వెంకటరెడ్డి మాట్లాడుతూ తాడేపల్లి మండల పరిసర ప్రాంతాల్లో పేదల ఇళ్ల స్థలాలు ఇళ్ల పట్టాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసిందని గుర్తు చేశారు. గతంలో సిపిఎం ఆధ్వర్యంలో పలు గ్రామాల ప్రజాప్రతినిధులుగా సిపిఎం నాయకులు ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతోందని, ఆ పార్టీ అవినీతి మయంగా మారిందని చెప్పారు. దేశానికి పెను ప్రమాదంగా మారిన బిజెపిని, దాని పొత్తు పార్టీలైన టిడిపి, జనసేన పార్టీలను, నిరంకుశ వైఖరి అవలంబిస్తున్న వైసిపిలను ఓడించాలని, ఇండియా బ్లాక్ బలపర్చిన వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను టిడిపి, జనసేన, వైసిపి సమర్థించడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎవిఎన్ గోపాలరావు, వి.శివనాగరాణి, బి.ముత్యాలరావు, రాజకుమార్, పి.కృష్ణ, కె.సాంబశివరావు, షేక్ ఫున్, బాలకుమారి, అనూష, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

డాక్టర్ ఆళ్ల శ్రీవాణికి ఎక్స్‌లెన్స్ అవార్డు

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్ : ప్రపంచ పెటెంట్స్ దినోత్సవం సందర్భంగా పుణెలోని ఎంఐటి యూనివర్సిటీ, ఉయ్ గ్రో రీసెర్చ్ ఆర్గనైజేషన్ శుక్రవారం సంయుక్తంగా నిర్వహించిన నేషనల్ వైడ్ రీసెర్చ్ పెటెంట్ కాన్‌క్లేవ్‌లో ఇన్వైటెడ్ కీనోట్ స్పీకర్‌గా పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ (పిఎఎస్) కాలేజీ ప్రిన్సిపల్ గుర్రం వీరరాఘవయ్య భార్య, నంబూరు వి.వి.ఐ.టి కళాశాల ఫిజిక్స్ డిపార్ట్మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆళ్ల శ్రీవాణి పాల్గొన్నారు. ఆమె ప్రజెంటేషన్ చేసిన ఎమర్జింగ్ ఎలెక్ట్రాన్ నానోస్కోప్‌కు బెనారస్ హిందూ యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశి, అస్సాం యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ రాజీవ్ మోహన్ పంత్, ఉయ్ గ్రో రీసెర్చ్ ఆర్గనైజేషన్ సిఇఒ డాక్టర్ రమేష్ చంద్ర పాండా రీసెర్చ్ ఎక్స్‌లెన్స్ అవార్డును ప్రదానం చేశారు. పోస్ట్ డాక్టరల్ రీసెర్చ్ స్కాలర్‌గా ఇండియాలోనే ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థలు ఐఐఎస్‌సి బెంగళూర్, ఐఐటి మద్రాస్, ఐఐటి ఖరగ్‌పూర్, ఐఐటి బాంబే, ఐఐటి ఢిల్లీలో కొనసాగించిన ఫిజిక్స్ మెటీరియల్ సైన్స్ రీసెర్చ్ విభాగంలో ఇప్పటివరకు 26 పేటెంట్ రైట్స్‌ను డాక్టర్ ఆళ్ల శ్రీవాణి పొందారు. ఆమెకు వివిఐటి కళాశాల పాలకవర్గం, అధ్యాపకులు, పిఎఎస్ కాలేజీ పాలకవర్గ అధ్యక్షులు విశ్రాంత ఎఎస్‌పి కాళహస్తి సత్యనారాయణ, సెక్రెటరీ కరస్పాండెంట్ విజ్ఞాన సంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య. ఎన్‌సిసి అధికారి డాక్టర్ పాతూరి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ ప్రతాప్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

కరపత్రాలు ఇస్తున్న మస్తాన్‌వలి, అజయ్‌కుమార్

ఇండియా వేదిక అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి-గుంటూరు

ఇండియా వేదిక బలపరిచిన గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, గుంటూరు తూర్పు అభ్యర్థి షేక్.మస్తాన్‌వలి గెలుపు కోరుతూ శుక్రవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని స్థానిక పాతబస్టాండ్ వద్ద ఉన్న ఈస్ట్ చర్చి వద్ద ఉన్న తలాబ్ మసీదు వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం మాయాబజారులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అభ్యర్థులతోపాటు, సిపిఐ నగర కార్యదర్శి కె.మాల్యాద్రి, యం.హనుమంతరావు, ఎ.అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

రేపు పవర్ లిఫ్టింగ్ జిల్లా జట్టు ఎంపిక

ప్రజాశక్తి - మంగళగిరి

గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఫిట్ జోన్‌లో ఆదివారం జిల్లా సబ్ జూనియర్, జూనియర్ మెన్ అండ్ ఉమెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు ఉంటాయని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ సందాని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనేవారు వయసు ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా అందచేయాలని, ఎంపికైనవారు 5న విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

ప్రగతి బాల విద్యాలయం ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉత్తమ విద్యా బోధనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తాడేపల్లి పట్టణంలోని సుందరయ్యనగర్ ప్రగతి బాల విద్యాలయం కరస్పాండెంట్ పి.గిరిజ, ప్రిన్సిపల్ వై.వెంకటరత్నం (నాని) తెలిపారు. పది పరీక్షా ఫలితాల్లో తమ విద్యాసంస్థ నెంబర్ వన్‌గా నిలిచిందని చెప్పారు. పది ఫలితాల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినట్లు చెప్పారు. 574 మార్కులతో బి.అంబిక, 569 మార్కులతో ఎం.హరినాగసాయి పాఠశాల టాపర్‌గా నిలిచారని వివరించారు. తమ విద్యాలయంకు సంబంధించి 2020 బ్యాచ్ విద్యార్థి షేక్ సైదాబి నీట్ ర్యాంకు సంపాదించి నిమ్రా కళాశాలలో ఎంబిబిఎస్ విద్యనభ్యసిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. 500 మార్కులు దాటిన విద్యార్థులు 9 మంది ఉన్నారని తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వారు అభినందనలు తెలిపారు.

పది ఫలితాల్లో భగవాన్ స్కూల్ ప్రతిభ

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం సమీపంలో శ్రీ భగవాన్ స్కూల్ వంద శాతం ఫలితాలు సాధించి రికార్డు సృష్టించిందని స్కూలు యాజమాన్యం తెలిపింది. నర్సరీ నుంచి పదో తరగతి వరకు అత్యుత్తమ క్రమశిక్షణతో ఇక్కడ విద్యా బోధన జరుగుతుందని తెలిపారు. 570 మార్కులతో డి.చంద్రిక స్కూల్ టాపర్‌గా నిలిచారని, 563 మార్కులతో ఎన్.లక్ష్మీదుర్గ ద్వితీయ స్థానం, మరో ముగ్గురు 500 మార్కులు దాటారని తెలిపారు. మరో ఏడుగురికి 400 మార్కులు దాటాయని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించడంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి దాగి ఉందని చెప్పారు. అందరికీ అభినందనలు తెలిపారు. జూన్ 12 నుంచి పాఠశాల పున:ప్రారంభం అవుతుందని వెల్లడించారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

ప్రజాశక్తి-ఈపూరు

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా గ్రామ ప్రజలు సహకరించాలని పోలీసులు కోరారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా కేంద్ర బలగాలతో ఇనిమెళ్ళ,బొమ్మరాజు పల్లి, కొచ్చర్ల, అంగలూరు గ్రామాలలో వినుకొండ రూరల్ సీఐ యు సుధాకర్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించారు. గొడవలకు పాల్పడి జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని సూచించారు. ఎన్నికల కేసులు కుటుంబాలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తాయని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక పోలీసులు దృష్టికి తేవాలన్నారు. ఆయనతోపాటు ఎస్సై షేక్ మహమ్మద్ ఫిరోజ్, ఏఎస్ఐ సాంబయ్య ఉన్నారు.

టిడిపి నుండి వైసిపిలోకి చేరికలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గురజాల నియోజకవర్గంలో పార్టీల మార్పులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం గురజాల మండలం మాడుగలకి చెందిన టిడిపి ముఖ్య నాయకులు మోటపోతుల గోవిందరాజు,పల్లపాటి జానయ్య,పోనికి చెన్నకేశవులు,వెంకట నారాయణలు గురజాల మండల కన్వీనర్ గాంధీ ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. గురజాల నియోజకవర్గం మాచవరం మండలం మాచవరంలో టిడిపికి చెందిన 40 మైనార్టీ కుటంబాలు కో ఆప్షన్ మెంబర్ షేక్ జానీ ఆధ్వ ర్యంలో వైసిపిలోకి చేరారు.గురజాల వైసిపి అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాద రంగా ఆహ్వానించారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

గురజాల నియోజకవర్గం టిడిపిలో శుక్రవారం వైసిపి నుండి పలువురు ముఖ్య నాయకులు టిడిపి పార్టీలోకి చేరారు. దాచేపల్లి మండలం పెదగార్లపాడులో యడవల్లి పెద్ద మల్లయ్య, పిన్నం జానకి,శంకర్‌లు వైసిపి నుండి టిడిపిలోకి చేరారు. దాచేపల్లి మండలం ఇరికేపలికి చెందిన వివధ సామాజిక వర్గాలకు చెందిన 10కుటంబాలు మరియు గురజాల మండలంలోని అంబాపురానికి చెందిన వివిధ సామాజిక వర్గాలకు చెందిన 30 కుటంబాలు టిడిపిలో చేరాయి. కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడుకు చెందిన మానుకొండ నారాయణమ్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా కుమారులు రామారావు, ఉపేంద్ర కలిసి స్థానిక భూషయ్య మెమోరియల్ వైద్యశాలలోని రోగులకు శుక్రవారం పండ్లు పంపిణీ చేశారు. సహాయకులు, సందర్శకులకు మజ్జిగ, బిస్కెట్ ప్యాకెట్లు అందించారు. కార్యక్రమంలో ఎం.రామాంజనేయులు, పి.గోపి, ఎం.సౌజన్య పాల్గొన్నారు.

రెండు నామినేషన్లు తిరస్కరణ

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

నామినేషన్ల పరిశీలనకు హాజరైన మంత్రి అంబటి రాంబాబు, ఇతర పార్టీల అభ్యర్థులు

సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ లో నామినేషన్ల పరిశీలన శుక్రవారం ప్రశాంతంగా నిర్వహించారు. సత్తెనపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల పత్రాల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు హాజరయ్యారు. మొత్తం 22 మంది అభ్యర్థులు 38 నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల పత్రాల పరిశీలన అనంతరం 20మంది అభ్యర్థుల నామినేషన్ల ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ ఆమోదించారు. ఇద్దరు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించారు. మంత్రి అంబటి రాంబాబు కు డమ్మీ అభ్యర్థి గా నామినేషన్ వేసిన అంబటి అల్లుడు యోండూరి ఉమేష్ చంద్ర చౌదరి నామినేషన్‌ను, తెలుగు రాజ్యాధికార సమితి అభ్యర్థి కూరపాటి డేవిడ్ రాజు నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. నామినేషన్ల పరిశీలన కార్యక్రమానికి మంత్రి అంబటి రాంబాబు ,జై భీమ్ రావు భారత్ పార్టీ అభ్యర్థి జొన్నలగడ్డ విజయ్ కుమార్, స్వతంత్ర అభ్యర్థి బొర్రా వెంకట అప్పారావు టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ తరుపున టిడిపి నాయకులు లీగల్ సెల్ న్యాయవాదులు లు హాజరయ్యారు. టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ కూడా హాజరయ్యారు

పల్నాడు అభివృద్ధికి ఓ రైతులా కష్టపడుతున్నా : శ్రీకృష్ణ దేవరాయలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతు పొలంలో విత్తు విత్తిన దగ్గర నుండి పంట చేతికి వచ్చే వరకు ఎలా కష్టపడి పని చేస్తాడో పల్నాడు ప్రాంత అభివృద్ధికి తాను అదేవిధంగా కష్టపడుతున్నానని, తన కష్టాన్ని, పల్నాడు ప్రజల విశ్వాసాన్ని నమ్ముకుని ముందుకు పోతున్నానని విద్య,వైద్యం, వ్యవసాయ, మౌళిక సదుపాయాల కల్పన, తాగు,సాగునీరు ఇలా అన్ని విధాలా వెనుకబడిన పల్నాడు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నానని నరసరావుపేట టిడిపి పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. రొంపిచర్ల మండలంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ సోషల్ మీడియాలో తనపై వైసిపి చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండించారు. వైసిపి కోసం పని చేస్తున్న ఐ - ప్యాక్ టీం సర్వేలన్నీ బోగస్ అని, వాళ్ల ప్రచా రాలన్నీ అసత్య మేనని అన్నారు. సర్వేలతో వైసిపి ఎమ్మెల్యేలను, నాయ కులను ఆఖరికి ముఖ్యమంత్రిని కూడా ఊహల్లోకి తీసుకెళ్లే పరిస్థితి వచ్చిం దన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో టిడిపి గాలి వీస్తోందని అన్నారు.

పల్నాడు జిల్లాలో పార్లమెంట్ స్థానంతో పాటు 7 అసెంబ్లీ స్థానాలలో టిడిపి జెండా ఎగురవేయడం ఖాయమని అన్నారు. నరసరావుపేట నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లా డుతూ రొంపిచర్ల మండలంలో ఒకప్పుడు టిడిపికి మంచి మెజార్టీ ఉందని, ఆ చరిత్రను మళ్లీ తిరగ రాయాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజలకు సేవకుడినై సేవ చేస్తానని, కోడెల శివప్రసాద రావు స్పూర్తితో నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పులుకూరి జగ్గయ్య, కార్యదర్శి పల్లెల నాగిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, నాయకులు వేల్పుల సింహాద్రి యాదవ్, పచ్చవ కోటేశ్వరరావు అధిక సంఖ్యలో రొంపిచర్ల గ్రామ ప్రజలు, మండల నాయకులు పాల్గొన్నారు.

మైండ్ గేమ్‌లో జగన్ దిట్ట : టిడిపి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాట్లాడుతున్న కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులు

మైండ్ గేమ్ ఆడడం, ప్రజలను మభ్యపెట్టడం,ఏమి చేయకుండానే అన్నీ చేసినట్లు ప్రచారం చేసుకోవడంలో ముఖ్యమంత్రి జగన్ దిట్ట అని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శించారు. శుక్రవారం స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ మాట తప్పను మడమ తిప్పనన్న వ్యక్తి అన్ని విషయాలలో వైఫల్యం చెందారని అన్నారు. నగదు బదిలీ పథకాల ద్వారా ఒక్కొక్కరికి ఎంత లబ్ధి చేకూరిందో తెలియదు కానీ, రాష్ట్ర ప్రజలపై ఒక్కొక్కరిపై రూ10 లక్షల వరకు అప్పులు చేశారన్నారు. లక్ష కోట్ల ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించారని,మద్యం ద్వారా వచ్చిన లక్షల కోట్లను తాడేపల్లి ప్యాలెస్‌లో దాచుకున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కూటమి చేతిలో వైసిపికి ఓటమి తప్పదని చెప్పారు. వైసిపి అమలు చేస్తున్న పథకాలనే మరింత మెరుగ్గా అమలు చేస్తామని మాత్రమే టిడిపి ప్రచారం చేస్తోందని, అమరావతి రాజధాని, విభజన హామీలు, పోలవరం నిర్మాణం,ఇతర ప్రాజెక్టుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రజాగళంలో మినీ మేనిఫెస్టోలో ప్రస్తావించిన దాఖలాలు లేవని ప్రజాశక్తి విలేకరి అడిగిన ప్రశ్నకు తమ స్టాండ్ అదేనని,దాని గురించి ప్రత్యేకంగా ప్రచారం చేసుకోవాల్సిన అవసరం లేదని సమాధాన మిచ్చారు.

కారంపూడిలో ఇంటింటి పచారం

ప్రజాశక్తి -కారంపూడి

మాచర్ల నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థి జూలకంటి. బ్రహ్మానందరెడ్డి భార్య జూలకంటి శోభారాణి నియోజకవర్గ పరిధిలోని కారం పూడిలో శుక్రవారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య బజారు, చెక్ పోస్టు సెంటర్ లోని ముస్లిం బజారు, వినుకొండ రోడ్డులోని లింగయత్ బజారు తదితర విధులలో ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు కర్నా. సైదారావు, టౌన్ టిడిపి అధ్యక్షులు కటికల బాలకృష్ణ, టీడీపీ మైనారిటీ నాయకులు తండా మస్తాన్ జానీ పాల్గొన్నారు.

బ్రహ్మారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిన డెబ్బై కుటుంబాలు

ప్రతిరైతుకూ పెట్టుబడి సాయమందిస్తాం

ప్రజాశక్తి-మాచర్ల

జనసేన, బిజెపి, తెలుగుదేశం పార్టీల ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి రాగనే ప్రతి రైతుకు ఏడాదికి రూ 20 వేల పెట్టుబడి సాయాన్ని అందిస్తామని కూటమి అసెంబ్లీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి స్పష్టం చేశారు. వెలుర్ది మండలం మండాది, పట్లవీడు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పట్లవీడు, శివలింగాపురానికి చెందిన బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన 70 కుటుంబాల వారు వైసిపినీ వీడి టిడిపిలో చేరాయి. కార్యక్రమంలో నాయకులు సిహెచ్ మధుబాబు పాల్గొన్నారు.



ఫణిదంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైసిపి అభ్యర్థులు

లబ్ధిదారులే బ్రాండ్ అంబాసిడర్లు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

వైసీపీ ప్రభుత్వానికి సంక్షేమ లబ్దిదారులే బ్రాండ్ అంబాసిడర్లని సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సత్తెనపల్లి మండలం ఫణిదం, దీపాలదిన్నెపాలెం, రామచంద్రాపురం గ్రామాల్లో నర్సరావుపేట పార్లమెంటు అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ తో కలిసి అంబటి రాంబాబు శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా రాంబాబు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసిపికి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మళ్లీ అధికారంలోకొస్తే మరిన్ని పథకాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైసిపి మళ్ళీ అధికారం చేపట్టి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే మరిన్ని సంక్షేమ, అబివృద్ధి పథకాలను అమలు చేస్తారని నరసరావుపేట అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం 26 వ వార్డులో శ్రీనివాస రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కార్యకర్తల జోలికొస్తే సహించం

ప్రజాశక్తి-వినుకొండ

సార్వత్రిక ఎన్నికల ప్రచారం భాగంగా నూజెండ్ల మండలంలోని పలు గ్రామా ల్లో వైసిపి అభ్యర్థి బొల్లా బ్రహ్మానాయుడు ప్రచారం నిర్వహించారు. వినుకొండను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన జీవిత ఆశయమని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మక్కెన మల్లిఖార్జునరావులు ఓట ర్లను భయభ్రాంతులకు గురిచేయడానికి చూస్తున్నారని, వారికి భయపడే వారు ఎవరూ లేరని తెలిపారు.

పశువేములలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి- విజయపురిసౌత్

మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి భార్య పిన్నెల్లి రమా మండలంలోని పశువేములలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాచర్ల అభివృద్ధి చెందాలంటే రామకృష్ణారెడ్డిని గెలిపించాలని స్థానికులను కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకుడు పండ్ల మంగయ్య,కర్రా చిన రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బూత్ కన్వీనర్ల అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండల పరిధిలోని ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో ని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం బూత్ కన్వీనర్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథి ఆర్. పి. రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మా ర్గపు పరిపాలన కొనసాగుతుందని పరిపాలను ఆపాల్సిన బాధ్యత ఉందని, జగన్ పాలనలో మహిళలకు రక్షణ లేదని దిశా చట్టానికి దిశ లేకుండా చేశారని విమర్శించారు.

నేడు గిరిజన ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మాచర్ల మండలం కొత్తపల్లి జంక్షన్ సమీపంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాచర్ల నియోజకవర్గ గిరిజన ఆత్మీయ సమ్మేళనం శనివారం జరగనుందని జిల్లా గిరిజన టిడిపి నాయకుడు కరంటోత్ పాండు నాయక్ అన్నారు. దేశవరపు క్యాంపు తండా వద్ద శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

పలువురి నామినేషన్ల తిరస్కరణ

ప్రజాశక్తి-తెనాలి

సార్వత్రిక ఎన్నికల్లో దాఖలు చేసిన నామినేషన్ల పరిశీలన అనంతరం ఆరుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి ప్రఖర్‌జైన్ శుక్రవారం తెలిపారు. తెనాలి అసెంబ్లీ నియోజకవర్గానికి దాఖలైన నామినేషన్లలో కాంగ్రెస్ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసిన షేక్ బషీర్, డాక్టర్ చందు సాంబశివుడు, నవరంగ్ కాంగ్రెస్ అభ్యర్థి మధిర మనోహర్, ఇండిపెండెంట్లు మాధవరపు నాగలక్ష్మి, ఐతగోని శివకుమార్, షేక్ జానిబాషా నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి.

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి 77 సెట్ల నామినేషన్లు దాఖలవగా వాటిని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో శుక్రవారం పరిశీలించారు. వీటిల్లో ఐదు నామినేషన్‌లు తిరస్కరణకు గురైనట్లు ఆర్‌ఒ జి.రాజకుమారి తెలిపారు. ఇండిపెండెంట్‌గా నామినేషన్ చేసిన మురుగుడు లావణ్య నామినేషన్ సక్రమంగా లేనందున తిరస్కరించినట్లు చెప్పారు. మొత్తంగా 44 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా ఇద్దరు తిరస్కరణకు గురవగా 42 మంది పోటీలో నిలిచారు. పరిశీలనలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నీరజ్ కుమార్, ఎన్నికల వ్యయ పరిశీలకులు పి.రాధనాథ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు

నియోజవర్గానికి దాఖలైన 27 నామినేషన్లను ఆర్‌ఒ శుక్రవారం పరిశీలించారు. నిబంధనల ప్రకారం లేవనే కారణంతో 5 నామినేషన్లు తిరస్కరించారు. అంబటి మురళీకృష్ణ తరపున సిద్దినేని శ్రీనివాసరావు నామినేషన్ వేశారు. అయితే మురళీకృష్ణ నామినేషన్‌ను ఆమోదించినందున దానిని తిరస్కరించారు. జక్కా రవీంద్రనాథ్ తరుపున అందే దిలీప్ కుమార్ నామినేషన్ వేశారు. జక్కా రవీంద్రనాథ్ నామినేషన్ ఆమోదించినందున ఆ నామినేషన్ తిరస్కరించారు. దూళిపాళ్ల నరేంద్ర కుమార్ తరుపున ధూళిపాళ్ల జ్యోతిర్మయి నామినేషన్ వేశారు. నరేంద్ర కుమార్ నామినేషన్ ఆమోదించబడినందున పై నామినేషన్ తిరస్కరించినట్లు చెప్పారు. ఆదాల బ్రహ్మయ్య బ్యాంకు డీటెయిల్స్, ఓటర్ల జాబితాలోని వివరాలు తోపాటు ప్రతిపాదకుల వివరాలు, ఫామ్-26 అఫిడవిట్‌లను వారికి ఇచ్చిన సమయంలో జతపరిచనికారణంగా తిరస్కరించారు. పరిశీలనలో అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ సూర్యనారాయణ సింగ్, మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ ఫణి కుమార్, అభ్యర్థులు పాల్గొన్నారు.

మంగళగిరిలో పరిశీలనపై వివరిస్తున్న ఆర్‌ఓ రాజకుమారి

పొన్నూరులో పరిశీలనకు హాజరైన అభ్యర్థులు

నేడు పేరేచర్లలో తాడికొండ నియోజకవర్గ ముస్లిముల హర్ దిల్

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని పేరేచర్లలోని నరసరావుపేట రోడ్ హోటల్ రవీంద్రలో శనివారం సాయంత్రం మే వైఎస్సార్ హమ్ సబ్ జగన్‌కి సాత్ కార్యక్రమం జరుగుతుందని వైసిపి గుంటూరు జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు సయ్యద్ హబీబుల్లా తెలిపారు. కార్యక్రమానికి కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, రాష్ట్ర వైసిపి మైనారిటీ అధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, ప్రముఖ సినీ నటులు ఆలీ, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య, తాడికొండ నియోజకవర్గ అభ్యర్థి మేకతోటి సుచరిత, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, గుంటూరు, కృష్ణా జిల్లాల కో-ఆర్డినేటర్ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పాల్గొంటారని తెలియజేశారు.

మురళీకృష్ణ నామినేషన్ చెల్లదు : నరేంద్ర

ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ నామినేషన్‌తో పాటు బీఫామ్ సమర్పించని మురళీకృష్ణ నామినేషన్‌ను తిరస్కరించాలని ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డి.నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. అంబటి మురళీకృష్ణ తన అఫిడవిట్‌లో భార్య, కుమార్తె పేర్లు పొందుపరిచినా, వారి పేరిట ఉన్న ఆస్తుల వివరాలను తెలియజేయలేదని, అఫిడవిట్ నోటరీ చేయించిన వ్యక్తి పరిమితి గుంటూరు నగరం వరకేనని అన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలు దాచుకున్న దాదాపు రూ.2.50 కోట్ల సొమ్మును అంబటి మురళీకృష్ణ తన సొంత ఖాతాలకు మళ్లించుకున్నారని, అదే అంశాన్ని ఆయనే అఫిడవిట్‌లో పేర్కొన్నారని చెప్పారు. ఈనెల 22న అంబటి మురళీకృష్ణ నామినేషన్‌తో పాటు తన బీఫామ్ సమర్పించలేదని ఆయనే స్వయంగా అంగీకరించినా అధికారులు మాత్రం భీఫామ్ సమర్పించినట్లు చూపిస్తున్నారని విమర్శించారు. అధికారులు నిష్పక్షపాతంగా పనిచేసి ఆయన నామినేషన్‌ను తిరస్కరించాలని కోరారు. అధికారుల స్పందన ఆధారంగా రాష్ట్ర ఎన్నికల అధికారితో పాటు జాతీయ ఎన్నికల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేస్తామని నరేంద్ర చెప్పారు.

టిడిపి, జనసేన ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎన్‌డిఎ కూటమి తరుపున పోటీ చేస్తున్న టిడిపి మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి నారా లోకేష్, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌లను గెలిపించాలని కోరుతూ శుక్రవారం టిడిపి ఉండవల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి, జనసేన తాడేపల్లి మండల రూరల్ పార్టీల అధ్యక్షులు అమరా సుబ్బారావు, సామల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దొప్పలపూడి జ్యోతిబసు, గుంటూరు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్, గాదె వినయ్ పాల్గొన్నారు.

పథకాలపై ఒకరు.. వ్యతిరేకతపై మరొకరు

గెలుపుపై ధీమాగా వైసిపి, టిడిపి అభ్యర్థులు

ప్రజాశక్తి - తుళ్లూరు

ఎన్నికల ప్రచారంలో వైసిపి, టిడిపి తనమునకలయ్యాయి. తాడికొండ నియోజకవర్గం స్థానాన్ని గత ఎన్నికల్లో వైసిపి చేజిక్కించుకోగా ఈసారీ గెలవాలనే పట్టుదలతో ప్రచారాన్ని హోరెత్తిస్తోంది. వైసిపి అభ్యర్థి మేకతోటి సుచరితతో పాటు ఆమె భర్త దయాసాగర్, కుమార్తె పార్టీ గెలుపు కోసం ప్రయత్నిస్తున్నారు. జనసేన, బిజెపి మద్దతుతో టిడిపి అభ్యర్థిగా బరిలో ఉన్న టిడిపి అభ్యర్థ శ్రావణ్ కుమార్ కూడా నియోజకవర్గంలో కలియ తిరుగుతున్నారు. ఈయనకు మద్దతుగా అమరావతి రైతులు, అమరావతి దళిత జెఎసి నాయకులు ప్రచారం చేస్తున్నారు. టిడిపి అధినేత చంద్రబాబు కూడా తాడికొండలో పర్యటించి సభ జరిపారు. సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని వైసిపి భావిస్తుండగా ప్రజల్లో వైసిపిపై తీవ్ర వ్యతిరేకత కారణంగా తమ గెలుపు ఖాయమని టిడిపి ధీమాగా ఉంది.

ప్రచారం మరింత ముమ్మరం

నియోజకవర్గంలో వివిధ పార్టీల నుండి 16 మంది నామినేషన్లు వేశారు. వైసిపి అభ్యర్థిగా మేకతోటి సుచరిత, మేకతోటి హర్షిత్, టిడిపి అభ్యర్థిగా తెనాలి శ్రావణ్ కుమార్, తెనాలి కాంతి సుమన్ బాబు, కాంగ్రెస్ పార్టీ నుంచి మంచాల సుశీల్ రాజా, ఇండియన్ లేబర్ పార్టీ అభ్యర్థిగా దొడ్డా ముసలయ్య, జై భీమ్ రావ్ భారత్ పార్టీ తరపున జడ శ్రావణ్ కుమార్, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా శృంగారపాటి బాబూరావు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున తాళ్లూరి నాగరాజు, జాతీయ జనసేన పార్టీ అభ్యర్థిగా తెనాలి రమేష్‌బాబు, నవరంగ్ కాంగ్రెస్ అభ్యర్థిగా గుర్రం రామరావు, తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ నుండి మెండెం మరియదాసుతో పాటు మరో నలుగురు ఇండిపెండెంట్‌లు పోటీలో ఉన్నారు.

నియోజకవర్గం పరిధిలో అమరావతి రాజధాని ప్రాంతం ఉండడంతో టిడిపి ఈ స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గత ఎన్నికల్లో ఈ స్థానాన్ని వైసిపి చేజిక్కించుకోవడం టిడిపి అవమానంగా భావిస్తోంది. ఈసారి గెలిచి తీరాలన్న పట్టుదలతో ఆ పార్టీ శ్రేణులు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. టిడిపి, వైసిపి అభ్యర్థులు శ్రావణ్ కుమార్, సుచరిత ఇప్పటికే నియోజకవర్గంలో కలియతిరిగారు. టిడిపి ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ఒకసారి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. వైసిపి ఎంపి అభ్యర్థి కిలారు రోశయ్య... సుచరిత నామినేషన్‌కు తాడికొండ రావడం మినహా ఇంతవరకు ప్రచారం చేపట్టలేదు.

పలు వార్డుల్లో అంబటి మురళీకృష్ణ ప్రచారం

ప్రజాశక్తి- పొన్నూరు

పట్టణంలోని 10, 11, 12 వార్డుల్లో వైసిపి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ శుక్రవారం ప్రచారం చేపట్టారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో వినూత్న మార్పులు తెచ్చారని, మంచి పాలన అందించారని అన్నారు. ఆయన్ను మళ్లీ సిఎం చేసేందుకు వైసిపిని గెలిపించాలని కోరారు. షేక్ నాజర్, పి.రమేష్, పి.జాని, ఆర్.ఆదిశేషులు, జి.గంగాధర్, జె.ఇస్సాకు పాల్గొన్నారు.

అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపండి

ప్రజాశక్తి - తాడికొండ

అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపాలని ఎన్‌డిఎ కూటమి తరుపున తాడికొండ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. శుక్రవారం రావెల గ్రామంలో ఇంటింటి ప్రచారం, రోడ్ షోలో పాల్గొన్న మాట్లాడారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. .వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశ్నించే వారిపై దాడులకు తెగబడుతున్నారని ధ్వజమెత్తారు. నాయకులు డి.శ్రీనివాసరావు, కె.రామచంద్రరావు, కె.బ్రహ్మయ్య, ఎం.ప్రకాష్‌రావు, బి.విజయ్ శేఖర్ పాల్గొన్నారు.

వైసిపిని వీడి టిడిపిలోకి

ప్రజాశక్తి-ఫిరంగిపురం

మండలంలోని గుండాలపాడులో టిడిపి నాయకులు, హార్వెస్ట్ ఇండియా అధినేత డాక్టర్ కత్తెర సురేష్ కుమార్, కూటమి తరుపున తాడికొండ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో 15 మంది వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వసంతరావు, సైదా పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వకుళాదేవి

ప్రజాశక్తి - మంగళగిరి : పట్టణానికి చెందిన రేఖా వకుళాదేవి, మరో 15 మంది ఉండవల్లిలోని నారా లోకేష్ నివాసంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వకుళాదేవికి లోకేష్ టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బిజెపి, దాని మిత్రపక్షాలను చిత్తుగా ఓడించాలి : నవరంగ్ కాంగ్రెస్‌పార్టీ

ప్రజాశక్తి - మంగళగిరి

కేంద్రంలోని బిజెపి దాని మిత్రపక్ష పార్టీల అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించాలని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఓటర్లకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బిజెపి, విశ్వహిందూ పరిషత్, ఆర్‌ఎస్‌ఎస్, బజరంగదళ్ తదితర మతోన్మాద శక్తులు సెక్యులరిజానికి తూట్లు పొడుస్తున్నాయని, వీటిని బహిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రూ.లక్షల కోట్లను అదాని, అంబానీలకు దోచిపెడుతోందన్నారు. తమ నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జమ్మూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 543 పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టిందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, కాపులకు రాజ్యాధికారం కావాలని, సామాన్య ప్రజలే చట్టసభలకు వెళ్లాలనేది తమ పార్టీ లక్ష్యమని చెప్పారు. మంగళగిరి నుండి తాను పోటీ చేస్తున్నట్లు చెప్పారు.

రూ.15 వేలు దాటిన పసుపు ధరలు

ప్రజాశక్తి-దుగ్గిరాల

స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డులో పసుపు ధరలు క్వింటాళ్ రూ.15 వేలు పలికింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇదే అత్యధికం. కొత్త పంట డెల్టా ప్రాంతంలో ఇప్పుడిప్పుడే చేతికి అందుతున్న సమయంలో ధరలు పెరగటంపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 2010లో యార్డు చరిత్రలోనే అత్యధికంగా రూ.16 వేల ధర పలికింది. ఈ ఏడాది ఆ ధరకు మించి వస్తుందని రైతులు ఆశిస్తున్నారు. ఎగుమతి ఆర్డర్లు కూడా వస్తున్నాయని వ్యాపారస్తులు తెలిపారు. శుక్రవారం కనిష్ట ధర క్వింటాళ్ రూ.12 వేలు, గరిష్ట ధర రూ.15 వేలు, సగటు ధర రూ.13991 పలికింది. 1430 క్వింటాళ్ల అమ్మకాలు జరిగాయి.

క్విజ్ పోటీల్లో కళ్లం విద్యార్థులకు ప్రథమ బహుమతి

ప్రజాశక్తి-గుంటూరు

బహుమతి సాధించిన విద్యార్థులతో ఉమాశంకర్‌రెడ్డి తదితరులు

నేటి పోటీ ప్రపంచలో విద్యతోపాటు, సాంకేతిక నైపుణ్యాలు ఎంతో అవసరం అని కళ్లం ఇంజినీరింగ్ కాలేజి డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర్‌రెడ్డి అన్నారు. నర్సరావుపేట జెఎన్‌టియు నిర్వహించిన క్విజ్ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులను శుక్రవారం కళాశాలలో అభినందించారు. కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న పి.హర్షప్రియ మొదటి బహుమతి సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి, సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ వి.రాజీవ్‌జట్సన్ పాల్గొన్నారు.

వర్సిటీలో ముగిసిన నాక్ పర్యటన

ప్రజాశక్తి - ఎఎన్‌యు

వర్సిటీలో కూరగాయల సాగును పరిశీలిస్తున్న నాక్ బృందం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మూడ్రోజులుగా జరుగుతున్న నాక్ పీర్ కమిటీ పర్యటన శుక్రవారంతో ముగిసింది. కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ రాజేష్ సింగ్, మెంబర్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ రాజగోపాల్ శరవణన్, సభ్యులు ప్రొఫెసర్ సచిన్ దేశ్ ముఖ్, ప్రొఫెసర్ అనిల్ కుమార్ మహాపాత్ర, ప్రొఫెసర్ డేవిడ్ పీటర్, ప్రొఫెసర్ సంజయ్ కె.జైన్‌కు వర్సిటీ అధికారులు విశ్వవిద్యాలయం ప్రగతిని వివరించారు. కొద్ది నెలల క్రితం యూనివర్సిటీ పంపిన సెల్ఫ్‌స్టడీ రిపోర్టు ఆధారంగా నాక్ కమిటీ యూనివర్సిటీకి వచ్చి పరిశీలించారు. మూడ్రోజుల పరిశీలనలో అధికారులు, అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఇచ్చిన సమాధానాలు, వర్సిటీ అమలు చేస్తున్న విధానాలు సంతృప్తికరంగా ఉన్నాయని కమిటీ దృష్టికి తీసుకువెళ్లారు. కమిటీ సభ్యులు మూడు బృందాలుగా వర్సిటీలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆర్ట్స్, సైన్స్, ఫార్మసీ, ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్, ఫిజికల్‌ఎడ్యుకేషన్ కళాశాలలను సందర్శించి అక్కడి వసతులను పరిశీలించారు. వర్సిటీలోని పలు సదుపాయాలను, వసతులను అక్కడి వారు వివరించారు. విశ్వవిద్యాలయంలో ఉన్న బెస్ట్ ప్రాక్టీస్‌లో కూరగాయలను పండించి నేరుగా వసతి గృహాలకు పంపిణీ చేయడం, వసతిగృహాలకు అత్యంత నాణ్యత గల కంగన్ వాటర్ అందించడం, ప్రతి వసతి గృహంలో రీడింగ్ రూమ్, వేడి నీటి వసతి కల్పన, విద్యార్థులకు ఉచితంగా సివిల్స్, గ్రూప్స్, యూజీసీ నెట్, సిఎస్ఐఆర్ నెట్, జి పాట్ , గేట్, వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణివ్వడం పరిశోధనలకు ఆధునిక లేబరేటరీలు, అంతర్జాతీయ ఆన్‌లైన్, ఆఫ్ లైన్ జర్నల్స్ అందుబాటులోకి తీసుకురావడం, 24 గంటల పాటు ఇంటర్నెట్ సౌకర్యం, కంప్యూటర్ ల్యాబ్‌లు, ప్లాస్టిక్ ఫ్రీ యూనివర్శిటీ, ర్యాగింగ్ ఫ్రీ యూనివర్సిటీ, వర్సిటీని సుందరంగా తీర్చిదిద్దడం, విద్యార్థినీ విద్యార్థులకు వేర్వేరుగా క్రీడా వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడం, 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండటం, దూరవిద్యలో చదువుకునేందుకు ఉద్యోగులకు వారి పిల్లలకు ఫీజులో రాయితీలు కల్పించడం, సమస్యల పరిష్కారానికి కేంద్రం ఏర్పాటు, పభుత్వ సంస్థలతో, విదేశీ విశ్వవిద్యాలయాలతో, వివిధ రకాల పరిశ్రమలతో అవగాహన ఒప్పందాలు తదితరాలు కమిటీ దృష్టికి వచ్చాయి. వర్సిటీ గ్రామీణ స్థాయి నుంచి గ్లోబల్ స్థాయికి వెలుగుతుందనటానికి మార్గాలపై బెస్ట్ ప్రాక్టీస్‌ను వర్సిటీ కల్పిస్తుందని నాక్ పీర్ కమిటీ సమావేశాల్లో పేర్కొన్నారు. మూడ్రోజులు పర్యటన ముగిసిన సందర్భంగా నాక్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ రాజేష్‌సింగ్ వర్సిటీ అధికారులతో సమావేశమయ్యారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్, రెక్టార్ పి.వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ప్రిన్సిపాల్స్, డీన్స్, కోఆర్డినేటర్లు, డైరెక్టర్లు, విభాగాధిపతులతో సమావేశం నిర్వహించారు.

చలపతిలో ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో సెక్యూరిటీ అర్కెస్ట్రేషన్, ఆటోమేషన్, ప్రతిస్పందన' అనే అంశంపై శిక్షణా శిబిరం నిర్వహించారు. ముఖ్యవక్తగా హాజరైన సాహిత్యవర్మ మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక ఆవిష్కరణల దృష్ట్యా డేటా భద్రత గురించి విద్యార్థులకు వివరిస్తూ స్ప్లంక్ అనే టూల్‌ను భద్రతా సంఘటనలను గమనించటానికి, అర్థం చేసుకోవటానికి, ఎలా స్పందించాలో నిర్ణయించటానికి ఈ సాధనాలు బాగా ఉపయోగపడతాయని వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ సైబర్ దాడులు ఎక్కువగా జరుగుతున్న ఈ తరుణంలో ఇలాంటి థ్రెట్ ఇంటెలిజెన్స్ నిర్వహణ సామర్థ్యాలు కలిగిన సాధనాలపై పట్టు సాధించటం వల్ల విద్యార్థులు బహుళజాతి సంస్థల్లో ప్రాంగణ ఎంపికలు సాధించటానికి ఎంతోగానో ఉపయోగపడతాయన్నారు. సిఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ ఎ.బాలాజీ మాట్లాడుతూ డేటా భద్రత సంఘటనలకు మద్దుతుగా యంత్ర ఆధారిత సహాయాన్ని వర్తింప చేయటం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సాహిత్యవర్మ

అభ్యర్థుల సమక్షంలో నామినేషన్లను పరిశీలిస్తున్న ఆర్ఒ కీర్తి

తూర్పులో 17, పశ్చిమలో 31 నామినేషన్లు ఆమోదం

ప్రజాశక్తి-గుంటూరు

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో దాఖలైన నామినేషన్లకు శుక్రవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో అభ్యర్థుల సమక్షంలో నామినేషన్ల పరిశీలన చేపట్టారు. 29 మంది అభ్యర్థులు 43 సెట్లు నామినేషన్లు దాఖలు చేయగా పరిశీలన అనంతరం ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు సరైన ధ్రువపత్రాలు, అవసరమైన డాక్యుమెంట్లు లేనందున 12 నామినేషన్లు తిరస్కరించారు. మిగిలిన 17 నామినేషన్లు ఆమోదించినట్లు నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈనెల 27-29 తేదీల్లో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 29వ తేదీన తుది జాబితా ప్రకటిస్తామన్నారు.

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో 31 నామినేషన్లు ఆమోదించారు. ఈ మేరు శుక్రవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలోని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అభ్యర్థుల సమక్షంలో ఆర్ఒ కె.రాజ్యలక్ష్మి నామినేషన్ల పరిశీలన చేపట్టారు. మొత్తం 55 నామినేసన్లు పరిశీలించారు. సరైన ధ్రువపత్రాలు లేని కారణంగా 8 నామినేషన్లు తిరస్కరించారు. మిగిలిన 47 నామినేషన్లలో డమ్మీ, అదనపు సెట్లను తొలగించి 31 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించారు.

నామినేషన్లు పరిశీలిస్తున్న రాజ్యలక్ష్మి

టిడిపికి ఓటమి భయం : విడదల రజిని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రచారంలో భాగంగా అభివాదం చేస్తున్న విడదల రజిని

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఓటమి తప్పదని గ్రహించే టిడిపి కుట్రలకు తెరలేపిందని వైసిపి అభ్యర్థి విడదల రజిని దుయ్యబట్టారు. గుంటూరు నగరం 36వ డివిజన్‌లో శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె నియోజకవర్గంలో ప్రజలు తనపై చూపుతున్న ఆదరాభిమానాలు చూసి ఓర్వలేక టిడిపి కుట్రలకు పాల్పడుతోందని చెప్పారు. ఎన్నికుట్రలకు పాల్పడినా ప్రజలు మాత్రం వైసిపి వైపే ఉన్నారన్నారు. వైసిపి పాలనలో ప్రజలంతా ఎంతో సంతోషంతో ఉన్నారని చెప్పారు. ప్రజలంతా ఫ్యాను గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. గత ఐదేళ్లలో సిఎం జగన్ పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. అన్నివర్గాల ప్రజల మెప్పు పొందిన ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. ఎస్‌సి,ఎస్‌టి, బిసి,ముస్లిం మైనారిటీలు అన్ని రంగాల్లో అభివద్ధి సాధించేలా తమ పాలన కొనసాగిందన్నారు. మరోసారి జగనన్నను గెలిపించుకోవాలనే నిర్ణయానికి రాష్ట్ర ప్రజలు వచ్చేశారని తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాల్లో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి బంగారు భవిష్యత్తు దిశగా రాష్ట్రాన్ని తీసుకెళుతున్న నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని చెప్పారు. తాను గెలిచిన వెంటనే గుంటూరును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. 39వ డివిజన్‌లో తోళ్ల షాపు సెంటరు, షాదీఖానా, రాజ్యలక్ష్మి నగర్, వడ్డెర కాలనీ, నర్సిరెడ్డి పాలెం, కష్ణదేవరాయ నగర్, మహా ప్రస్థానం వెనుక వైపు, భాగ్యనగర్ ప్రాంతాల్లో పర్యటించారు. కార్పొరేటర్ ఉడుముల లక్ష్మీశ్రీనివాసరెడ్డి, నాయకులు ఉడుముల శ్రీనివాసరెడ్డి, దుగ్గంపూడి వెంకట్రామిరెడ్డి, ఉడుముల అప్పిరెడ్డి, షేక్ మియా సాహెబ్, ఇమామ్, వీరాస్వామి, మస్తాన్‌వలి, పండు, పొగర్తి కృష్ణ, అంజినాయక్, మహంకాళి బాలయ్య, విజయ్, రాములు పాల్గొన్నారు.